www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 175 శనివారం, మార్చి 21, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# రూ.3,24,234 కోట్లతో

# రాష్ట్ర బడ్జెట్

● రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు ● మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు ● ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు ● 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా ● జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు ● విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు ● వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు ● విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు ● పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు ● విద్యా శాఖకు రూ.26,674 కోట్లు ● వైద్య శాఖకు రూ.13,679 కోట్లు ● కార్మిక శాఖకు రూ.998 కోట్లు ● మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు ● ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు ● బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు ● మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు ● యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు ● మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు ● మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు ● ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు ● అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క







**హైదరాబాద్,మార్చి 20 :** తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. రూ. 3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను

మిగతా2లో...

## గోదావరిలో ఐదుగురు గల్లంతు

● ఇద్దరి మృతదేహాలు లభ్యం ● మిగిలిన ముగ్గురి కోసం గాలింపు



**భద్రాచలం,మార్చి 20 :** గోదావరి నదిలో స్నానానికి వెళ్లినవారిలో ఐదుగురు యువకులు గల్లంతుకాగా.. వారిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగతా ముగ్గురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

మిగతా2లో...

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్




**అమరావతి,మార్చి 20 :** ముస్లింలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వారు ట్వీట్ పెట్టారు. ఇస్లాం మతం లో అత్యంత పవిత్రమైన

మిగతా2లో...

## ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి



2లో

అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మడానికి వీల్లేదు

ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి వాహనాలను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఘటనలో ఏడుగురు దుర్మరణం



**చెన్నై,మార్చి20 :** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డుపై వెళుతున్న ఇతర వాహనాలను ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరి కొంతమంది

మిగతా2లో...

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

● అప్పులకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ

● బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**హైదరాబాద్,మార్చి20:** అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు. మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్టాన్ని భ్రష్టుపట్టించడంలో

మిగతా2లో...

## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

- డిజాస్టర్ మేనేజిమెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్,మార్చి20:** అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వ హణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుం టామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధ తుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత

మిగతా2లో...

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం




**హైదరాబాద్,మార్చి20 :** పవిత్ర రంజాన్( ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో సంతోషంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా

మిగతా2లో...




## ప్రేమాభిమానాల పరిమళం రంజాన్...

ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన కేసీఆర్



2లో

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తరిగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించడమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన – ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసరమైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మి పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్–2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేలకోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713

# బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని.. ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ చేసిన అప్పుల భాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

(మొదటి పేజీ తరువాయి)

మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడు సార్లు రైతుబంధు ఎగ్గొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్లు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రిని మూసేస్తామంటే.. భట్టి ఏమో యాదాద్రి తెలంగాణకు గర్వకారణమని అంటున్నారని అన్నారు. సింగరేణి గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే హక్కు లేదన్నారు. సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రేమాభిమానాల పరిమళం రంజాన్...


## - ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన కేసీఆర్




**హైదరాబాద్,మార్చి 20 :** రంజాన్ మాసం ఆఖరి పర్వదినమైన 'ఈద్ ఉల్ ఫితర్' సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజూ ప్రత్యేక దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, భక్తి శ్రద్ధలతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని, ఈ సందర్భంగా పరస్పర శాంతి, సహనం, సౌభ్రాతృత్వం, ప్రేమాభిమానాలు పరిమళిస్తాయని పేర్కొన్నారు. లౌకికవాద విలువలకు ప్రాధాన్యమిస్తూ, విభిన్న మతాల సంస్కృతీ సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ, గంగా జమునా తహజీబ్‌కు ప్రతీకగా బీఆర్ఎస్ పాలన కొనసాగిందని తెలిపారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం, ప్రగతి కోసం విద్య తదితర రంగాల్లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వారి జీవన విధానంలో గుణాత్మక మార్పునకు దోహదం చేశాయని వివరించారు. ప్రగతి తిరిగి పుంజుకుని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

# ప్రీమియం పెట్రోల్‌పై రూ.2 పెంపు

- బల్క్ డీజిల్‌పై రూ.22 అదనపు భారం
- యుద్ధం నేపథ్యంలో పెట్రో వాత మొదలు




**న్యూఢిల్లీ,మార్చి 20 :** పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో దేశంలో పెట్రో వాత మొదలైంది. దేశంలో శుక్రవారం ప్రీమియం లేదా హయ్యర్ గ్రేడ్ పెట్రోల్ ధర లీటరుకు రూ.2 చొప్పున పెరిగింది. అదే విధంగా పారిశ్రామిక వినియోగం కోసం కొనుగోలు చేసే బల్క్ డీజిల్ రేటు లీటరుకు దాదాపు రూ. 22 పెరిగింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచ చమురు ధరలు పెరగడంతో ఈ పెంపు ఏర్పడింది.అయితే సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు. ప్రీమియం 95–ఆక్టేన్ పెట్రోల్ ధర ఢిల్లీలో లీటరు రూ. 99.89 నుంచి రూ. 101.89కి పెరిగింది. అదే విధంగా బల్క్ లేదా ఇండస్ట్రియల్ డీజిల్ ధర ఢిల్లీలో లీటరు రూ.87.67 నుంచి రూ. 109.59కి చేరుకుంది. ఇరాన్ యుద్ధం తీవ్రస్థాయికి చేరుకోవడంతో గురువారం అంతర్జాతీయ ముడి చమురు ధర బ్యారెల్ 119 డాలర్లు ఉంది.

# గోదావరిలో ఐదుగురు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దు ప్రాంతం కూనవరంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అమరావతిలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు కూనవరం రోడ్డులోని గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు దిగారు. నది లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ వారిలో ఐదుగురు యువకులు గల్లంతవగా, మిగిలిన ఇద్దరు ఒడ్డుకు చేరుకొన్నారు. గమనించిన స్థానికులు వారికోసం బోట్లపై వెళ్లి గాలింపు చర్యలు చేపట్టగా.. చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం), పొడిచేటి అభిరామ్ (భద్రాచలం) మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురు గోక తేజ (ఉయ్యూరు), నవదీప్ (ఉయ్యూరు), పాశం సతీష్ కుమార్ (మదనపల్లి) కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గోదావరి ఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాలింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. భవిష్యత్‌లో గోదావరి పరివాహక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ రంజాన్ నెలలో ఉపవాసదీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడానికి ఒక మంచి అవకాశమని సీఎం తెలిపారు. పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. ఈ రంజాన్ మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. మీరు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, మీ కోరికలు అన్నీ నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంటూ ఈద్ ముబారక్ అని సీఎం ట్వీట్ పెట్టారు.

# ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

**అమరావతి,మార్చి 20 :** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే.. అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా చేసేందుకు వీలుగా గ్యాస్ను పంపిణీదారులకు మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించింది.ఈ రాశుల వారికి ధనయోగం పక్కా!దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్టంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి.. దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్లను ఆదేశించింది. ఇందులో భాగంగా వారికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన సేలం జిల్లాలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు కోయంబత్తూరు నుంచి సేలం బయలుదేరింది. బస్సు ఉత్తమ శోలపురం దగ్గర హైవేపై వెళుతుండగా అదుపుతప్పింది. డివైడర్‌ను దాటుకుని అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. ఆ రోడ్డుపై వెళుతున్న ఓ బైక్‌తో పాటు టెంపోను ఢీకొట్టింది. బైక్, టెంపో నుజ్జునుజ్జయ్యాయి. బైకుపై ప్రయాణిస్తున్న ఓ మహిళతో పాటు ఆమె కూతురు అక్కడికక్కడే మరణించారు. ఇక.. టెంపోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 11 నెలల చంటిపాప కూడా ఉండటం విషాదకరం.మాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు మొదలుపెట్టారు. గాయపడినవారిని చికిత్స కోసం దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతివేగం కారణంగానే బస్సు అదుపుతప్పి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. 'ప్రమాదానికి సంబంధించి పూర్తి దర్యాప్తు జరుగుతోంది. దర్యాప్తు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి అన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ఆధ్యాత్మిక చింతన పెంచుకునే ఈ పండుగ.. సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ముస్లింల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, లౌకికవాదానికి పెద్దపీట వేస్తామని ఆయన పేర్కొన్నారు.'రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో బ్యూటిషన్ టైలరింగ్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 20 (పీపుల్స్ న్యూస్):** ములుగులో వేద రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యూటిషన్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు జనార్దన్ నోముల హాజరై మాట్లాడుతూ.. మహిళ ఆర్థికాభివృద్ధి స్వయం ఉపాధి లక్ష్యంగా వేద రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ములుగులో బ్యూటిషన్ ఉచిత శిక్షణ కేంద్రం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం సర్టిఫికెట్ తో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ శిక్షణ పొందే అభ్యర్థులు సొసైటీ కో ఆర్డినేటర్లు మౌనిక, నాగవేణి తదితరులు పాల్గొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు టైలరింగ్ బ్యూటిషన్ కోర్సులకు సోమవారం వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, శిక్షణ స్థలం ములుగులోని పత్తిపల్లి రోడ్ లో ఉన్న సోనీ పార్లర్, నాగవేణి టైలరింగ్ షాప్ శివాలయం రోడ్ ఆల్ఫా బేకరి పక్కన ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల వారు 6281771545 నెంబర్ లో సంప్రదించాలని పేర్కొన్నారు.

# పస్రాలో డాగ్ స్క్వాడ్‌తో ఆకస్మిక తనిఖీలు

**అక్రమ మత్తు పదార్థాలపై కట్టుదిట్టమైన నిఘా**
**ఎస్ఐ తాజుద్దీన్**



**ములుగు ప్రతినిధి మార్చి 20 (పీపుల్స్ న్యూస్):** యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. అక్రమ మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వలను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని చెప్పారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర కేంద్రంలో సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, ఇతర వ్యాపార సంస్థల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్స్ డాగ్ సహాయంతో ప్రతి దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వలు ఉన్నాయా అనే దానిపై దృష్టి సారించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపిన

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 20 (పీపుల్స్ న్యూస్)** :జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రమాదం లో గాయపడిన కార్మికుడికి నష్టపరిహారం అందచేత



**ఖమ్మం /మార్చి 20/(పీపుల్స్ న్యూస్ ):**
ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులలో హెచ్ జి ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ తరపున కాంట్రాక్ కార్మికుడిగా పనిచేస్తున్న ఘుఖీఘుజవంప్త అనే కార్మికుడు విధి నిర్వహణలో ఉండగా గత సంవత్సరం జూలై 30 తేదీన జరిగిన ప్రమాదంలో తన కుడి చేతిని కోల్పోయినారు. ఈ ఘటనపై సంబంధిత సంస్థకు నోటీసు జారీ చేయగా, యాజమాన్యం అయిన ఇంజనీరింగ్ లిమిటెడ్ వారు కార్మిక నష్టపరిహార చట్టం కింద రూ. 31,31,000/– మొత్తాన్ని డిపాజిట్ చేయడం జరిగింది. ఈరోజు, బాధిత కార్మికుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫతేపూర్ నుండి ఖమ్మం చేరుకోగా, జిల్లా కలెక్టర్ గారు శ్రీ అనుదీప్ దురిశెట్టి గారి చేతుల మీదుగా ఆ నష్టపరిహార మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేసి, అనంతరం అతని బ్యాంకు ఖాతాలోకి ఆ మొత్తాన్ని ఆన్లైన్ ద్వారా వెంటనే జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ, పని ప్రదేశాలలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా, ఇన్సూరెన్స్ లేదా ఇతర భద్రతా అంశాల పరంగా కార్మికులకు ఇబ్బందులు ఎదురైన సందర్భం లో వెంటనే కార్మిక శాఖను సంప్రదించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను ఉప కార్మిక కమిషనర్ ఖమ్మం, శ్రీ కే. విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వేగవంతంగా పూర్తి చేయడం జరిగింది.

# గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ

**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 20( పీపుల్స్ న్యూస్):** మండలంలోని బూరుగుపేట గ్రామపంచాయతీ పరిధి ఉట్ల తోగు గొత్తి కోయలకు శుక్రవారం గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దేవరాజు ఏకాంబరం, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడారు. అటవీ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న నిరుపేదలకు ట్రస్టు తరుపున సాయం అందించడం జరిగిందన్నారు. 50 మంది పిల్లలతో పాటు పెద్దవాళ్లకు రగ్గులు, దుప్పట్లు, మహిళలకు చీరలు, టవల్స్ అందించడం జరిగిందన్నారు. ఇక్కడ పరిస్థితులు చూసిన తర్వాత వీరికి మళ్ళీ దోమతెరలతో పాటు సోలార్ లైట్స్ అందించేందుకు కావలసిన ఏర్పాట్లు చేసే విధంగా త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బూర్గుపేట గ్రామ



సర్పంచ్ సేదమల్లక్క సారంగం, నాయకులు భీమ్రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు చిర్ర గణేష్ లెక్చరర్ చిర్ర సురేష్, రత్నం సురేందర్ కేతిరి బిక్షపతి తదితరులున్నారు.



# గ్యాస్ కొరతను సృష్టిస్తూ..సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ సమాచారాన్ని నమ్మవద్దు

**-మొగుళ్లపల్లి తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 20 (పీపుల్స్ న్యూస్):** ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న యుద్ధంలో భాగంగా భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశానుసారం మొగుళ్లపల్లి మండల తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డి, ఎస్ఐ ముప్పు సురేష్ లు మండల కేంద్రంలోని స్వయంప్రభ భారత్ గ్యాస్ ఏజెన్సీని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని స్టాక్, రిజిస్టర్, పంపిణీ స్లిప్ లు మరియు గోదాంను తనిఖీ చేశారు. గ్యాస్ పంపిణీకి సంబంధించిన పలు సూచనలను భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డి మాట్లాడారు. మండలంలోని గ్యాస్ వినియోగదారులు అధైర్య పడోద్దన్నారు. గ్యాస్ బుకింగ్




చేసుకున్న వెంటనే సిలిండర్ డెలివర్ అవుతుందన్నారు. కొందరు సోషల్ మీడియాలో గ్యాస్ కొరతను సృష్టిస్తూ..ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో



వస్తున్న ఫేక్ మెసేజీలను ప్రజలు నమ్మవద్దన్నారు. గ్యాస్ ఏజెన్సీ డీలర్లు గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పామాయిల్ సాగు పెంపుకోసం రైతులకు ప్రోత్సాహకాలు

**ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి**

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 20 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లాలో పామాయిల్ సాగు పెంపు కోసం రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు వ్యవసాయ యాంత్రికరణ సంస్థ ఆత్మ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. ములుగులోని రైతు వేదికలో ఆత్మ డైరెక్టర్ లు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ఆయన అధ్యక్షతన సమావేశమయ్యారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణను పెంచేందుకోసం త్వరలో జిల్లా స్థాయిలో వెయ్యి మంది రైతులతో కిసాన్ మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలాల వారిగా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



ములుగు జిల్లాకు 10 డ్రోన్లను కేటాయించిందని వెల్లడించారు. మహిళా సంఘాలు, రైతు ఉత్పాదక సంస్థలు, పిఎసిఎస్ లకు రాయితీపై అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగలవారు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఉద్యాన శాఖ ద్వారా 100% సబ్సిడీపై కూరగాయ విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఆక్వా రంగంలో జిల్లా రైతాంగానికి చేయూతనిస్తామని చెప్పారు. చేపల చెరువుల కోసం భారీగా రాయితీలు ప్రభుత్వం ప్రకటించిందని, ఒక హెక్టార్ విస్తీర్ణంలో చెరువు నిర్మాణానికి ఎస్సీ/ ఎస్టీలకు 60 శాతం, మిగతా సామాజిక వర్గాలకు 40 శాతం సబ్సిడీ ఇస్తామని రవీందర్ రెడ్డి వివరించారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులల్లో వేగం పెంచాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 20 (పీపుల్స్ న్యూస్):** సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని గదులను, వార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, లాబ్, మెడికల్ స్టార్ గది, లేబర్ రూమ్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అదేవిధంగా వార్డుల లో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటివరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమందికి ఇవ్వడం జరిగిందని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య







సేవలు అందించాలని,సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిపేర్లు గాని ఇతర పనులు ఏమైనా ఉన్నట్లయితే అంచనా వేసి ములుగు జిల్లా కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లను పరిశీలించి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన



పూర్తి చేసే విధంగా చూడాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఫర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, ఏటూరు నాగారం సర్పంచ్ శ్రీలత, ప్రజా ప్రతినిధులు, ఇతర ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డా. దివ్యమూర్తికి చంద్రుగొండలో ఘనంగా సన్మానం

**ఖమ్మం /మార్చి 20/(పీపుల్స్ న్యూస్ ):** అపరమేధావి డా.దివ్యమూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో యూత్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్ గా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దివ్యమూర్తి యువతను మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత మంచి అలవాట్లతో మంచి అభ్యుదయ భావాలు కలిగి సమాజంలో ఈ పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలని అన్నారు. నేటి యువత రేపటి భావితరాలకు స్ఫూర్తి అని తెలియజేశారు. అక్కడ యువత దివ్యమూర్తి మా ప్రాంతానికి రావడం గొప్ప విషయమని అన్నారు. తదనంతరం దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని ఇప్పటివరకు తనకు 126 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో చాపలమడుగు వీరబాబు, కుక్కమూడి బాల ప్రసాద్, పాస్టర్ మోజెస్, వార్డుమెంబర్ కృష్ణ,చాపలమడుగు రాములు , కాకటి నతానియేలు, కాకటి తిమోతి, కుక్కమూడి చిట్టిబాబు, చాపలమడుగు రమణ, నారపోగు అశోక్ , చాపలమడుగు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం, మార్చి 21, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 4

# వెంకటాపూర్(రామప్ప) మండలంలో పర్యటించనున్న సూర్య

**మండలంలోని నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయగలరని మనవి**



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 20 (పీపుల్స్ న్యూస్):**నేడు ఉదయం తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి–కుంజా. సూర్య వెంకటాపూర్ (రామప్ప) మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి,పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టను న్నారు. కావున, మండలంలోని సీనియర్ నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, మహిళా సోదరీమణులు తదితర నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

# ఇందిరా పార్క్ మహాధర్నాకు సీపీఐ పిలుపు -- ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై డిమాండ్

**-- సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ**



**బాలానగర్ 20 మార్చి ( పీపుల్స్ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 24న హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ పిలుపునిచ్చారు. ప్రజల ప్రాథమిక హక్కుల సాధన కోసం నిర్వహించబడుతున్న ఈ ధర్నాకు విస్తృతంగా ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ మహాధర్నాలో ప్రధానంగా ప్రభుత్వ భూములపై నివసిస్తున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, భూదాన్ భూముల్లో నివసిస్తున్న వారికి హక్కు పత్రాలు మంజూరు చేయాలని, అలాగేఅర్హులైన పేద కుటుంబాలకు "ఇందిరమ్మ ఇళ్లు" వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేయనున్నారు. సంవత్సరాలుగా నివసిస్తున్నప్పటికీ హక్కుల కోసం ఎదురు చూస్తున్న పేదల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ నాయకులు పేర్కొన్నారు.ప్రభుత్వం పేదల పట్ల సానుభూతితో వ్యవహరించి, ఇళ్ల స్థలాలు మరియు నివాస హక్కులు కల్పించాల్సిన బాధ్యత ఉందని జి. కృష్ణ అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ మహాధర్నాను జయప్రదం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పేదల ఇళ్ల హక్కుల కోసం ఇంద్రపార్క్ మహాధర్నా విజయవంతం చేద్దాం!

# ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కి ఉగాది శుభాకాంక్షలు.





**కుత్బుల్లాపూర్, మార్చి 20 (పీపుల్స్ న్యూస్) :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని శుక్రవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్ - ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని వారి నివాసంలో, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొల శ్రీకాంత్, కటకం విరేష్ నేత తదితరులు పాల్గొన్నారు

# సర్వే నంబర్ 307లో 20 ఎకరాలు క్రీడా స్టేడియం కోసం కేటాయించాలి

**ఆకుల సతీష్.**



**కుత్బుల్లాపూర్, మార్చి 20 (పీపుల్స్ న్యూస్) :** సర్వే నంబర్ 307లో కనీసం 20 ఎకరాలు క్రీడా స్టేడియం కోసం కేటాయించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం పరిధిలోని సర్వే నంబర్ 307 ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను అభినందించారు. ఈ ప్రాంతంలో 317 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటికే వివిధ శాఖలకు దాదాపు 265 ఎకరాలు కేటాయించినప్పటికీ, స్థానిక ప్రజల అవసరాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.కుత్బుల్లాపూర్, ప్రగతి నగర్, నిజాంపేట్, దుండిగల్ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు సరైన క్రీడా మైదానం లేకపోవడం బాధాకరమని తెలిపారు. యువత ఆరోగ్యం, క్రీడా అభివృద్ధి, శారీరక , మానసిక వికాసం కోసం ఇప్పటికే గత నెల కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో ఫిర్యాదు చేశాను చెప్పడంతోఈ మేరకు ఆయన కలెక్టర్‌తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.


# కోడిపందాలు నిర్వహిస్తున్న 14 మంది పోలీసులు అదుపులో కల్లూరు ఏసీబీ వసుంధర యాదవ్

**సత్తుపల్లి ప్రతినిధి మార్చి 20 (పీపుల్స్ న్యూస్):**సత్తుపల్లి మండలం గంగారం గ్రామ శివారు ప్రకాష్ నగర్ కాలనీలో పేకాట ఆడుతున్న 14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.65,000/ (2 ) కోడిపుంజులు , (2) కత్తులు, 6 మోటార్ సైకిళ్ళు, 11 కార్లు స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. శనివారం
విశ్వసనీయ సమాచారంతో తెల్లవారుజామున
ఇన్స్పెక్టర్ శ్రీహరి, ఎస్సై అశోక్ కుమార్ తన సిబ్బందితో సత్తుపల్లి మండలం, గంగారం గ్రామం ప్రకాష్ నగర్ కాలనీ శివారులో గల దూదిగం కొటేశ్ కి చెందిన పామాయిల్ తోటలో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో కోడిపందేలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడిచేసి 14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1) 65,000/-లు ,డబ్బులు (2 ) కోడిపుంజులు , (2) కత్తులు, 6 మోటార్ సైకిళ్ళు, 11 కార్లు స్వాదీన పరచుకొని వారిని పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తునట్లు కల్లూరు ఏసీపీ వసుందర యాదవ్ తెలిపారు.

పట్టుబడిన వారిని కోడిపందేలు నిర్వహిస్తే వచ్చే ఆర్థిక ఇబ్బందుల గురించి,కేసుల వలన జరిగే నష్టాల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిందితులను బైండవర్ నిమిత్తం సత్తుపల్లి తహసీల్దారు గారి ముందు హాజరుపర్చినట్లు పేర్కొన్నారు.

కల్లూరు సబ్ డివిజన్ పరిదిలో గల పోలీసు స్టేషన్ల పరిధి లో ఎటువంటి కోడిపందేలు, పేకాట,ఆన్లైన్ బెట్టింగ్ మరియు అక్రమ ఇసుక రవాణా మొదలయినవి నిర్వహిస్తే పోలీసు అధికారులకు తెలియజేయాలని వారి వివరాలు వారికి గోప్యంగా ఉంటాయని ఏసీపీ తెలిపారు.

నిందితుల వివరాలు



1) బత్తుల రవి వయస్సు 28 సంలు, గంగారం గ్రామం సత్తుపల్లి మండలం
2) బండారు వెంకటేష్ వయస్సు-31 సంలు, గంగారం గ్రామం, సత్తుపల్లి మండలం
3) గోపతి శ్రీనివాసరెడ్డి ం/శీ సత్యనారాయణరెడ్డి, వృత్తి -- హెచ్ సి-800 పి ఎస్ దమ్మపేట ఆర్/ఓ దమ్మపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,
4) దూదిగం కొటేశ్ వయస్సు 55 సంలు, చింతంపల్లి గ్రామం చింతలపూడి మండలం ఏలూరు జిల్లా
5) మోరంపూడి రంజిత్ వయస్సు -- 28 సంలు, ప్రవేట్ జాబ్ వేమిరెడ్డిపల్లి గ్రామం విసన్నపేట మండలం ఎన్ టి ఆర్ జిల్లా,
6) మొండితోక రాజు, వయస్సు 30 సం××లు ,ప్రవేట్ జాబ్ అన్నావరం గ్రామం నుజవీడు మండలం ఏలూరు జిల్లా
7) నెర్సు కిరణ్ కుమార్ వయస్సు 30 సం××లు, అన్నవరం గ్రామం, నుజవీడు మండలం, ఏలూరు జిల్లా
8) మోరంపూడి చందు,24 సం××లు, ప్రవేట్ జాబ్, వేమిరెడ్డిపల్లి గ్రామం విసన్నపేట మండలం ఎన్ టి ఆర్ జిల్లా,
9) ఆరేపల్లి రామ్, వయస్సు -21 సంలు, కారు డ్రైవర్, మందలపల్లి గ్రామం, దమ్మపేట మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
10) దేవళ్ళ చిరంజీవి, వయస్సు 35 సంలు, వడ్డెర, కూలి తీ/శీ గంగారం గ్రామం, సత్తుపల్లి మండలం,
11) దుగ్గిరాల వెంకటేశ్వరావు, వయస్సు 50 సంలు, ఎరుకుల, వ్యాపారం, వావిలాల గ్రామం తిరువూరు మండలం ఎన్ టి ఆర్ జిల్లా ,
12 ) మోడు పవన్ కళ్యాణ్, వయస్సు 28 సంలు, లంబాడీ , వ్యాపారం, గోపాలపురం గ్రామం ఏ కొండూరు మండలం, ఎన్ టి ఆర్ జిల్లా
13 ) దొడ్డా సురేందర్, వయస్సు 27 సంలు, రెడ్డి , ప్రవేట్ జాబ్, రామన్నపాలెం గ్రామం, వేంసూరు మండలం ,
14) పాశం సాయి, వయస్సు 29 సంలు, నాయకపోడు, కారు డ్రైవర్, మందలపల్లి గ్రామం, దమ్మపేట మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

# పుదరి సత్తయ్య గౌడ్‌కు ఘన సన్మానం..

**పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం**

**గోదావరిఖని మార్చి 20 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన పుదరి సత్తయ్య గౌడ్ ని శుక్రవారం ఘనంగా సన్మానించారు. పార్టీ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, సేవా తత్వానికి గుర్తింపుగా ఈ బాధ్యతలు దక్కడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. నూకాంబిక అమ్మవారి సాక్షిగా సన్మానం -- భక్తి, రాజకీయాల సమన్వయం టిటిఎస్ అంతర్గాం నూకాంబిక అమ్మవారి ఆలయంలో, అమ్మవారి ఆశీర్వాదాల మధ్య సత్తయ్య గౌడ్ కి ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో ఘనంగా సాగింది.
నాయకుల ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం
ఈ కార్యక్రమాన్ని నూకాంబిక ఆలయ చైర్మన్ జమ్ముల రామారావు, 8వ వార్డు సభ్యులు బొంతు ఆనంద్ ఆధ్వర్యంలో





నిర్వహించారు. జాతర కమిటీ, ఆలయ సభ్యుల విస్తృత భాగస్వామ్యం,సమ్మక సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ గిట్ల శంకర్ రెడ్డి, నూకాంబిక జనరల్ సెక్రటరీ మురిగేషన్ రాజేష్, ఘంటసాల నాగరాజు, ఓదెల వేణుగోపి, మనీ టైగర్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజాసేవే లక్ష్యం సత్తయ్య గౌడ్,ఈ సందర్భంగా మాట్లాడిన సత్తయ్య గౌడ్, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవలో ముందుంటానని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితమవుతానని పేర్కొన్నారు.

# పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకుడికి గౌరవం

**మూడు దశాబ్దాల పోరాటానికి ప్రతిఫలం..**
**కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూదరసత్తయ్య గౌడ్**
**పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకుడికి గౌరవం**

**గోదావరిఖని, మార్చి 20: (పీపుల్స్ న్యూస్):**అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గాం వాసి పుదరి సత్తయ్య గౌడ్‌కు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి లభించడం పార్టీ వర్గాల్లో ఆనందాన్ని నింపింది. కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి, ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందించిన ఆయనకు ఈ బాధ్యతలు రావడం విశేషంగా భావిస్తున్నారు.కార్యకర్తలే బలం వారి మనసులు గెలిచిన నాయకుడు పుదరి సత్తయ్య గౌడ్ ప్రత్యేకత ఏమిటంటే కార్యకర్తలతో ఆయనకు ఉన్న అనుబంధం. వారి సమస్యలను విగా భావించి పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటారు. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకోవడం ఆయన నాయకత్వానికి బలం ఇచ్చింది. అందుకే మండల స్థాయి




నుంచి జిల్లా స్థాయి వరకు ఆయనకు విశేష గుర్తింపు వచ్చింది. 1990 నుంచి నిరంతర రాజకీయ ప్రయాణం పుదరి సత్తయ్య గౌడ్ రాజకీయ ప్రస్థానం 1990లో ప్రారంభమై నిరంతరంగా కొనసాగుతోంది.బీసీసీఎల్ మండల కార్యదర్శిగా సేవలు,ఉమ్మడి రామగుండం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు 2005-06 లో వైయస్సార్ హయాంలో రచ్చబండ కమిటీ ఇంచార్జ్‌గా పని ఉమ్మడి రామగుండం కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలు 2011 నుంచి 7 సంవత్సరాలు అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు 2017-19 మధ్య చెన్నూరులో బూత్ లెవల్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా సేవలు,ఈ పదవులన్నీ ఆయన పార్టీ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. జిల్లా స్థాయిలో కీలక పాత్రలు నమ్మకానికి గుర్తింపు పెద్దపల్లిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈర్ల కొమురయ్య ఉన్న సమయంలో జిల్లా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించిన సత్తయ్య గౌడ్,అనంతరం పార్టీ విశ్వాసా న్ని గెలుచుకుని రెండు సార్లు జిల్లా ప్రధానకార్యదర్శిగా పనిచేశారు.ఇది ఆయనపై నాయకత్వం ఉంచిన నమ్మకానికి నిదర్శ నం. పార్టీ బలోపేతమే లక్ష్యం పుదరి సత్తయ్య గౌడ్ లక్ష్యం ఒక్కటే కాంగ్రెస్ పార్టీ బలోపేతం.మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం కష్ట పడుతున్న ఆయనకు ఈ పదవి మరింత బాధ్యతను తీసుకొ చ్చింది.ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# ప్రజా పాలనలో ప్రజరంజక బడ్జెట్ - ప్రతి వర్గానికి ప్రయోజనం!

**-- ఏ.మదన్ మోహన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్.**

**బాలానగర్ 20 మార్చి ( పీపుల్స్ న్యూస్)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ ప్రజాహిత దృక్పథంతో రూపొందించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. రైతాంగానికి భారీ మద్దతు వ్యవసాయ రంగ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం కోసం రూ. 23,178 కోట్లు కేటాయించడం ద్వారా రైతుల స్థితిగతులు మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

విద్యకు ప్రాధాన్యం -- విద్యార్థులకు ఉచిత భోజన పథకాలువిద్య మరియు మానవ వనరుల అభివృద్ధి కోసం రూ. 26,674 కోట్లు కేటాయించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, అలాగే ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్ వరకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై దృష్టి పెట్టారు. ఆరోగ్య రంగానికి బలమైన బడ్జెట్‌వైద్య ఆరోగ్య రంగానికి రూ. 13,679 కోట్లు



కేటాయించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సామాజిక న్యాయం -- ఎస్సీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం రూ. 11,784 కోట్లు కేటాయించారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు "రాజీవ్ యువ వికాసం" పథకం కోసం రూ. 6,000 కోట్లు కేటాయించి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించనున్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి నగర అభివృద్ధి కోసం రూ. 2,654 కోట్లు కేటాయించి మౌలిక సదుపాయాలను మెరుగుపరచనున్నారు.ఇందిరమ్మ కుటుంబ భీమా -- భరోసా పథకం ఇంటి పెద్ద మరణించిన సందర్భంలో కుటుంబానికి రూ. 5 లక్షల భీమా అందించే విధంగా "ఇందిరమ్మ కుటుంబ భీమా" పథకాన్ని అమలు చేస్తున్నారు. పెన్షన్ల పెంపు -- కొత్త లబ్ధిదారులు చేయూత పెన్షన్ల కోసం రూ. 14,861 కోట్లు కేటాయించి, కొత్తగా 2 లక్షల మంది అర్హులకు పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. మొత్తం మీద ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా రూపొందించబడింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టిన ఈ ప్రజాహిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు వ్యక్తమవుతున్నాయి.

# గాజుల రామారంలో సిటీ చికెన్ అండ్ మటన్ హలీంకు భారీ ఆదరణ

**కుత్బుల్లాపూర్ : మార్చి 20 (పీపుల్స్ న్యూస్):** హైదరాబాద్ నగరంలో రంజాన్ మాసం సందడి నడుమ హలీం సెంటర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో గాజులరామారం ప్రాంతంలో సిటీ చికెన్ అండ్ మటన్ ఆధ్వర్యంలో తయారవుతున్న హలీం స్థానికంగా విశేష ఆదరణ పొందుతోంది. మహమ్మద్ మోబిన్, షేక్ ఇస్మాయిల్ నిర్వహణలో, ఉషా ముల్లపూడి ఆసుపత్రి సమీపంలో కొనసాగుతున్న ఈ హలీం సెంటర్ గత కొన్ని రోజులుగా స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తూ, రుచికరమైన చికెన్, మటన్ హలీంలను వినియోగదారులకు అందిస్తోంది. నాణ్యత, రుచి, శుభ్రతలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ సెంటర్ వద్ద ప్రతిరోజూ వందల సంఖ్యలో కస్టమర్లు బారులు తీరుతున్నారు.ప్రత్యేకంగా ఉపవాసం విరమించిన తరువాత తినేందుకు సరైన ఆహారంగా భావించే హలీం కోసం ప్రజలు ఇక్కడికి తరలి వస్తున్నారు. మంచి రుచి, సరసమైన ధరలతో పాటు పరిశుభ్రతను కాపాడటం ఈ సెంటర్ విజయానికి ప్రధాన కారణంగా స్థానికులు చెబుతున్నారు.రంజాన్ నెలలో ఇలాంటి సేవలు అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్న సిటీ చికెన్ అండ్ మటన్ హలీం సెంటర్, గాజులరామారం ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది.

పేదలకు అందుబాటు ధరలో హలీం -- మోబిన్

రంజాన్ సందర్భంగా నగరంలో హలీం విక్రయాలు ఊపందుకున్నాయి. ఈ సందర్భంగా హలీం తయారీ విక్రయాలపై నిర్వాహకుడు మోబిన్ కీలక విషయాలు వెల్లడించారు. గత పది సంవత్సరాలుగా హలీం బట్టి కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. నాణ్యతతో పాటు శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు రుచికరమైన హలీం అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రత్యేకంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలు కూడా హలీం రుచిని ఆస్వాదించాలనే ఉద్దేశంతో తక్కువ ధరలోనే అందిస్తున్నామని మోబిన్ అన్నారు. ధరలు పెరిగిన ఈ కాలంలో కూడా అందరికీ అందుబాటులో ఉండేలా హలీం విక్రయాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. రంజాన్ నెలలో ఉపవాస దీక్షల అనంతరం హలీం ముఖ్యమైన ఆహారంగా మారిందని, తమ కేంద్రంలో ప్రతి రోజు పెద్ద ఎత్తున ప్రజలు హలీం కొనుగోలు చేస్తున్నారని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేస్తామని మోబిన్ స్పష్టం చేశారు.







# రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, మార్చి 20. (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ లో ఖాళీగా ఉన్న వివిధ విభాగాల పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక బోర్డు చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 నవంబర్ 14న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా మొత్తం 60 పోస్టులకు గాను 59 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో భాగంగా పోస్ట్ కోడ్ 51 కింద సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజికల్/జనరల్) విభాగంలో 2 ఖాళీలకు ఇద్దరు పురుషులు, కోడ్ 52 సైంటిఫిక్ ఆఫీసర్ (కెమికల్)లో 3 ఖాళీలకు ఇద్దరు పురుషులు, ఒక మహిళా అభ్యర్థి ఎంపికయ్యారని వివరించారు. అలాగే సైంటిఫిక్ ఆఫీసర్ బయాలజీ/సెరోలజీ (కోడ్ 53)లో 3 ఖాళీలకు ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు, కంప్యూటర్స్ విభాగం (కోడ్ 54)లో 2 ఖాళీలకు ఒక్కొక్కరు చొప్పున పురుష, మహిళా అభ్యర్థులు ఎంపికయ్యారు. సైంటిఫిక్ అసిస్టెంట్ విభాగాల్లో ఫిజికల్/జనరల్ (కోడ్ 55)లో 5 ఖాళీలకు నలుగురు పురుషులు, ఒక మహిళా అభ్యర్థి, కెమికల్ (కోడ్ 56)లో 10 ఖాళీలకు 8 మంది పురుషులు, ఒక మహిళా అభ్యర్థి (మొత్తం 9) ఎంపికయ్యారు. బయాలజీ/సెరోలజీ (కోడ్ 57)లో 10 ఖాళీలకు నలుగురు పురుషులు, ఆరుగురు మహిళలు, కంప్యూటర్స్ (కోడ్ 58)లో 7 ఖాళీలకు ఆరుగురు పురుషులు, ఒక మహిళా అభ్యర్థిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ల్యాబొరేటరీ టెక్నీషియన్ విభాగంలో ఫిజికల్/జనరల్ (కోడ్ 59)లో 2 ఖాళీలకు ఇద్దరు పురుషులు, కెమికల్ (కోడ్ 60)లో 6 ఖాళీలకు నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, బయాలజీ/సెరోలజీ (కోడ్ 61)లో 4 ఖాళీలకు ఒక పురుషుడు, ముగ్గురు మహిళలు, కంప్యూటర్స్ (కోడ్ 62)లో 5 ఖాళీలకు ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఎంపిక కాగా, ల్యాబొరేటరీ అటెండెంట్ (కోడ్ 63)లో ఉన్న ఒక్క ఖాళీకి ఒక పురుష అభ్యర్థి ఎంపికయ్యారని చైర్మన్ వివరించారు. అభ్యర్థుల అకడమిక్ మార్కులు, పని అనుభవం మరియు రాత పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయని, ఎంపికైన వారు ఈ నెల 23 నుండి 25వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో అటెస్టేషన్ ఫారాలను పూర్తి చేసి, మార్చి 30న హైదరాబాద్‌లోని పెట్లబుర్జ్ సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయంలో సమర్పించాలని ఆయన సూచించారు.




# 'హిందూ ధర్మ రక్ష' అంటూ ప్రకటనలు హాస్యాస్పదం.. జగన్‌పై మంత్రి ఫైర్

**అమరావతి, మార్చి 20:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి() తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు.జగన్ ఆలయాలకు వెళ్లకుండా ఇంట్లోనే సెట్టింగ్‌లు వేసి పూజలు చేస్తున్నట్లు నటించడం అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు సంప్రదాయాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చారని.. కానీ జగన్ ఎప్పుడూ ఆ పని చేయలేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, యువత ఉపాధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్ నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు.గత 20 నెలల్లో 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశంలోనే ఏపీ రికార్డు సృష్టించిందని మంత్రి అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 2026 ఫిబ్రవరి 28 నుంచి దివ్యాంగులకు సిటీ బస్సులు, పల్లె వెలుగు బస్సుల్లో ఉచితం ప్రయాణం.. ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.రంజాన్ సందర్భంగా మౌజన్లకు రూ.45 కోట్లు తక్షణమే అకౌంట్లలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇప్పటివరకు మూడు విడతలుగా 26,149 మందికి రూ.1,943 కోట్లు చెల్లించామని వివరించారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ... అల్లా దయతో అందరి జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.




# కర్నూలు జిల్లాలో హోరాహోరీగా పిడకల సమరం

**కర్నూలు జిల్లా, మార్చి 20 :** కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కైరుప్పల గ్రామం సంప్రదాయ ఉత్సవాలకు ప్రసిద్ధి. ఇక్కడ జరిగే పిడకల సమరం గ్రామ పండుగల్లో అత్యంత ఉత్సాహభరితంగా ఉండే కార్యక్రమాల్లో ఒకటి. ఆధునిక కాలంలో కూడా తమ పూర్వీకుల నాటి ఆచారాలను గౌరవిస్తూ, కైరుప్పల గ్రామస్థులు ఈ పిడకల సమరాన్ని ఏటా నిర్వహించడం విశేషం. కైరుప్పల గ్రామంలో ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా జరిగే ప్రసిద్ధ 'పిడకల సమరం' ఈ ఏడాది కూడా అత్యంత ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా జరిగింది.36 మందికి గాయాలు.. అయినా తగ్గని ఉత్సాహం..ఈ ఏడాది జరిగిన పిడకల సమరంలో వీరభద్రస్వామి - కాళికాదేవికి సంబంధించిన ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పిడకలు విసురుకున్నారు. ఈ పోరులో సుమారు 36 మందికి నుగ్గులు(పిడకల ముక్కలు) తగిలి చిన్నపాటి గాయాలయ్యాయి. అయినప్పటికీ ఆ గ్రామంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ వేడుక అత్యంత ప్రశాంతంగా ముగిసింది. ఈ వింత సంబరాన్ని చూసేందుకు కర్నూలు జిల్లా నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.




## రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో నిర్వహించే తాట్లవాయి ప్రీమియర్ లీగ్ Season 1 టోర్నమెంట్ లో భాగంగ



B.R బ్లాస్టర్స్ టీం కు SBI LIFE INSURANCE తరపున SBI Life Adviser సల్లూరి తిరుపతి గారి చేతుల మీదుగా జెర్సీలు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాజు, బిక్కు, అనిల్,మహేష్, తిరుపతి,మధు,రామ్ సింగ్, రంజిత్,శ్రీను,హరీష్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# రెండు మోటార్ బైక్ లు ఢీ వ్యక్తికి గాయాలు

**శంకరపట్నం మార్చి/20 :** శంకరపట్నం మండలం మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన కాశపాక రమేష్ అతని కుమారుడు సంపత్ తో కలిసి సోమారం నుండి కేశవపట్నం వెళ్లి పుట్టినరోజు వేడుకల కొరకు కేకు తీసుకుని వస్తుండగా మార్గమధ్యంలో మొలంగూర్ ఎక్స్ రోడ్ బ్రిడ్జి దగ్గర కొత్తగట్టు గ్రామానికి చెందిన నల్ల యుగంధర్ రెడ్డి కొత్తగట్టు నుండి కేశవపట్నం వెళుతుండగా రెండు బైకులు ఢీకొన్నాయి.ఈ ఘటనలో రమేష్ ఎడమ కాలుకు బలమైన గాయం తగిలి కింద పడడంతో అది చూసిన రమేష్ కుమారుడు సంపత్ 108కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది.సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# బోనం ఎత్తి పోచమ్మకు మొక్కులు పెట్టి



**శంకరపట్నం: మార్చ్/20:** ఉగాది పండుగను పురస్కరించుకొని శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామంలో గురువారం రోజున గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలతో అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఇంట్లో మహిళలు ఒక్క పొద్దులతో అత్యంత భక్తి,శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనము ఎత్తి డప్పు చప్పులు,ఊరేగింపు మధ్య ఘనంగా గ్రామంలోని పోచమ్మ ఆలయానికి చేరుకొని, పోచమ్మ తల్లికి పూలు,పండ్లు,నైవేద్యాలతో అమ్మవారికి మొక్కులుగా సమర్పించి,తల్లి గ్రామ ప్రజలను,పశువులను,పంటలను చల్లగా ఉండేట్లు చూడమ్మా అని,కోరుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని జడ్పీ సీఈఓ ఆకస్మిక తనిఖీ


**శంకరపట్నం: మార్చి/20ద:** శంకరపట్నం మండలం కేశవపట్నం మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం రోజున జడ్పీ సీఈవో శ్రీనివాస్ అకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక ఉన్న ఉద్యోగుల వివరాలపై ఆరాతీశారు.ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తో పాటు సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు.జీపి లలో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా లేదా జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఆరాతీశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా ప్రజలకు చేరేలా కృషి చేయాలని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ ను ఆదేశించారు.

# ఎకో పార్క్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని మంత్రికి వినతి.



**అశ్వారావుపేట , ప్రతినిధి కె.శ్రవణ్ కుమార్,మార్చి 20 (పీపుల్స్ న్యూస్) :** అశ్వారావుపేటలో ఎకో పార్కు నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివృద్ధి, సాంకేతిక శాఖల మంత్రి కొండా సురేఖ ని వారి చాంబర్ నందు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీగా ఏర్పడ్డ నియోజకవర్గ కేంద్రం తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు.

# భారత్, చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం తెరుచుకోనున్న లిపులేఖ్ పాస్



ఉత్తరాఖండ్ :ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని సరిహద్దు జిల్లా పిథోరాగడ్‌లో ఉన్న లిపులేఖ్ కనుమను భారత్- చైనా సరిహద్దు వాణిజ్యం కోసం త్వరలో తెరవనున్నారు. సుదీర్ఘ విరామం తర్వా ఓత 2026లో ఈ సంప్రదాయ సరిహద్దు వాణిజ్యాన్ని పునర్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ అంశంపై పిథోర్‌గడ్ జిల్లా కలెక్టర్ ఆశిశ్ కుమార్ భట్గైన్ అధ్యక్ష తన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రాబోయే వాణిజ్య సీజన్ కోసం జరుగుతున్న సన్నాహాలను సమీక్షించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు భారత్-చైనా సరిహద్దు వాణిజ్యం కోసం కార్యాచరణ ప్రణాళికను అధికారులు ఖరారు చేస్తున్నారు.సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ఈ వాణిజ్యం చాలా కీలకంఈ వాణిజ్యం కేవలం ఆర్థిక కార్యకలాపం మాత్రమే కాదని, సరిహద్దు ప్రాంతాల ప్రజల సామాజిక, సాంస్కృతిక జీవితంతో ఇది గాఢంగా ముడిపడి ఉందని అధికారులు తెలిపారు. భారత్- చైనాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం లిపులేఖ్ కనుమ ద్వారా వాణిజ్యం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జరగాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే, హిమాలయ ప్రాంతంలోని కఠినమైన భూభాగం, వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ కాలపరిమితి మారే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే ఈ బోర్డర్ ట్రేడ్‌లో పాల్గొనే వ్యాపారులకు వాణిజ్య పాస్‌లు జారీ చేసే ఏర్పాట్లపై కూడా సమావేశంలో చర్చిం చామని స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే 2026లో కూడా వ్యాపారులకు వాణిజ్య పాస్‌లు జారీ చేస్తామని చెప్పారు. గతేడాది సుమారు 265 మంది వ్యాపారులకు పాస్‌లు మంజూరు చేశామని వివరించారు. వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడం పట్ల పెరిగిన ఉత్సాహం కారణంగా ఈ ఏడాది దరఖాస్తుదారుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే, వాణిజ్య కాలాన్ని పొడిగించాలని పిథోర్‌గడ్ జిల్లా కలెక్టర్ ఆశిశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. తద్వారా ఎక్కువ మంది వ్యాపారులు లబ్ధి పొందగలరని, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కువ కాలం కొనసాగగలవని ఆశిశ్ కుమార్ అభిప్రాయపడ్డారు. మరోవైపు, వాణిజ్య కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు బ్యాంకింగ్, కస్టమ్స్ ఏర్పాట్ల గురించి కూడా అధికారులు చర్చించారు. ధార్చులా ప్రాంతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నగదు, కరెన్సీ మార్పిడి సౌకర్యాలను అందిస్తుందని పిథోర్‌గడ్ జిల్లా అడిషనల్ కలెక్టర్ యోగేంద్ర సింగ్ తెలిపారు. ఎగుమతులు, దిగుమతులు ఏయే వస్తువులం టేలిపులేఖ్ కనుమ ద్వారా చైనా నుంచి ఉన్ని, పష్మినా, ఉప్పు, బోరాక్స్, పట్టు, వెన్న, యాక్ హెయిర్, తోలు వంటివాటిని భారత్ దిగుమతి చేసుకుంటుంది. చైనాకు వస్త్రాలు, దుప్పట్లు, సుగంధ ద్రవ్యాలు, డ్రై ఫ్రూట్స్, కూరగాయలు, రాగి ఉత్పత్తులు, వ్యవసాయ పనిముట్లు, స్టేషనరీ, పాదరక్షలు, వంట నూనెలు వంటి వస్తువులను ఎగుమతి చేస్తుంది. ఈ వాణిజ్యం స్థానిక ఉపాధి అవకాశాలను పెంచుతుంది. అంతేకాకుండా సరిహద్దు ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తుంది.

అలాగే లిపులేఖ్ కనుమ ద్వారా భారత్- చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం జరగనున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాలు, కమ్యూనికేషన్ సౌకర్యాలను మెరుగుపరచాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిశ్ కుమార్ నొక్కి చెప్పారు. వ్యాపారులు, అధికారుల మధ్య సమన్వయం ఉండేలా చూసేందుకు సరిహద్దు ప్రాంతాలలో నెట్‌వర్క్ కనెక్టివిటీని బలోపేతం చేయాలని బీఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. రోడ్లు, వసతి, తాగునీరు, విద్యుత్, ఇతర ప్రాథమిక సౌకర్యాల కోసం సకాలంలో ఏర్పాట్లు జరిగేలా చూడాలని కూడా సంబంధిత శాఖలను కోరారు. గుంజి ప్రాంతంలో మరుగుదొడ్లు, ప్రాథమిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని జిల్లా పంచాయతీ, పర్యాటక శాఖను ఆదేశించారు.'ఈ వాణిజ్యం సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి చోదకం'

భారత్-చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం పునర్‌ప్రారంభం కేవలం వస్తువుల మార్పిడికి మాత్రమే పరిమితం కాదని, ఇది సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి కూడా కీలక చోదకమని అధికారులు తెలిపారు. ఇది స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తుందని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని, ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందన్నారు. మరోవైపు, 2026 వాణిజ్య సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

లిపులేఖ్ పాస్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. 1962 భారత్-చైనా యుద్ధం తర్వాత దీనిని మూసివేశారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు భారత్- చైనా సరిహద్దు వాణిజ్యం నిలిచిపోయింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం తర్వాత 1991లో లిపులేఖ్ కనుమ ద్వారా వాణిజ్యం తిరిగి ప్రారంభమైంది. అయితే, 2020లో కొవిడ్ విజృంభణ, ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కారణంగా ఈ కనుమ ద్వారా జరుగుతున్న సరిహద్దు వాణిజ్యం ప్రభావితం అయ్యింది. ఆ తర్వాత 2024లో లిపులేఖ్ పాస్ గుండా పరిమిత స్థాయిలో సరిహద్దు వాణిజ్య కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి.

## డీఎంకేలోకి నటి రంజనా నాచ్చియార్




**చెన్నై:** తమిళగ వెట్రి కళగం నాయకుడు విజయ్ వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేసి ఆ పార్టీ నుండి వైదొలగిన ప్రముఖ నటి రంజనా నాచ్చియార్ గురువారం డీఎంకే(ఐవీఖ)లో చేరారు. అన్నా అరివాయలంలో డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ సమక్షంలో ఆ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. రంజనా నాచ్చియార్ టీవీ సీరియల్స్‌లో, సినిమాల్లో నటిస్తూనే సామాజిక సేవకురాలిగాను గుర్తింపు పొందారు. 2023లో పోరూరు గెరుగంబాక్కంలో బస్సులో వేలాడుతూ వెళుతున్న విద్యార్థుల చెంపచెళ్లుమనిపించి కిందకు దింపారు. అదే సమయంలో బస్ డ్రైవర్, కండెక్టర్లను దూషించి అరెస్టయ్యారు.జైలు నుండి విడుదలైన తర్వాత రంజనా నాచ్చియార్ ప్రజలకు బాగా పరిచయమయ్యారు. ఆ తర్వాత బీజేపీలో చేరి ఆ పార్టీ కళా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా కొంతకాలం పనిచేశారు. ఆ తర్వాత త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీకి ఇటీవల విజయ్ భార్య సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన సందర్భంగా ఆయన పార్టీ నిర్వాహకుల సమావేశంలో చేసిన విమర్శలపై రంజన మండిపడ్డారు.ఎన్నికల ప్రచార సభల్లో మేనమామగా యువతుల పెళ్ళిళ్లలకు సాయం చేస్తానంటూ గొప్పులు చెప్పుకుంటున్న విజయ్ తన పిల్లలకు బాధ్యతాయుతమైన తండ్రిగా వ్యహరించాలని తెలిపారు. వివాహేతర సంబంధం కొనసాగించడం మంచిదనే భావాన్ని పార్టీ శ్రేణులకు కలిగించే రీతిలో విజయ్ ప్రసంగిస్తున్నారంటూ ఆరోపించారు. గుడ్‌బై చెప్పారు. విజయ్ నాయకత్వంలోని టీవీకేలో చేరారు. ఇటీవల విజయ్ భార్య సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించిన సందర్భంగా ఆయన పార్టీ నిర్వాహకుల సమావేశంలో చేసిన విమర్శలపై రంజన మండిపడ్డారు.ఎన్నికల ప్రచార సభల్లో మేనమామగా యువతుల పెళ్ళిళ్లలకు సాయం చేస్తానంటూ గొప్పులు చెప్పుకుంటున్న విజయ్ తన పిల్లలకు బాధ్యతాయుతమైన తండ్రిగా వ్యహరించాలని తెలిపారు. వివాహేతర సంబంధం కొనసాగించడం మంచిదనే భావాన్ని పార్టీ శ్రేణులకు కలిగించే రీతిలో విజయ్ ప్రసంగిస్తున్నారంటూ ఆరోపించారు. ఆ కొంత కాలం మౌనంగా గడిపారు. గురువారం ఉదయం అన్నా అరివాలయానికి వెళ్ళి స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరార కార్యక్రమంలో మంత్రులు దురైమురుగన్, కేఎన్ నెహ్రూ పాల్గొన్నారు.

## జ్యోతిష్యం పేరుతో అకృత్యాలు.. బాధితుల్లో 58 మంది మహిళలు.. మాజీ నేవీ ఆఫీసర్ అరెస్టు



**ముంబై:** వ్యక్తిగత సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి ఆడవాళ్లను మోసం చేస్తున్న రిటైర్డ్ మర్చెంట్ నేవీ ఆఫీసర్‌ను మహారాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతన్ని అశోక్ ఖారత్‌గా గుర్తించారు. అతనో జ్యోతిష్యుడు కూడా. ఓ 35 ఏళ్ల మహిళను లైంగికంగా వేధించిన కేసులో అతను పోలీసులకు చిక్కాడు. ఆధ్యాత్మికత పేరుతో అతను తన అకృత్యాలను కొనసాగించాడు. వివరాల్లోకి వెళ్తే.. అశోక్ ఖారత్ వయసు 67 ఏళ్లు. పూజలు చేస్తానని చెప్పి 35 ఏళ్ల మహిళను వశపరుచుకున్నాడు. ఆమెకు మత్తు మందును ఇచ్చి.. హిప్నటైజ్ చేశాడు. ఆ తర్వాత శారీరకంగా ఆమెపై దాడి చేశాడు. మూడేళ్లుగా వేదన అనుభవించిన ఆ మహిళ చివరకు పోలీసుల్ని ఆశ్రయించింది. కేసును ఛేధించిన పోలీసులకు మైండ్ బ్లాక్ అయ్యింది. కేవలం ఒక్క మహిళే కాదు.. ఆ ఆస్ట్రాలజర్ ఉచ్చులో అనేక మంది మహిళలు బలైనట్లు గుర్తించారు.పోలీసుల ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఖారత్‌ను రిటైర్డ్ మెర్చంట్ నేవీ ఆఫీసర్‌గా గుర్తించారు. అతన్ని కెప్టెన్‌గా కూడా పిలుస్తారు. పర్సనల్ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి ఆడవాళ్లను తన ఆఫీసుకు రావాలని పిలిచేవాడు. అక్కడకు వెళ్లిన మహిళలను హిప్నటైజ్ చేసేవాడు. మత్తు ఇచ్చి ఆ పని చేసేవాడని పోలీసులు చెప్పారు. ఆ మహిళలను భయపెట్టి వారిని రేప్ చేసేవాడని తెలిసింది. భర్తలను చంపేస్తానని లేదంటే.. చేతబడి పూజలతో వణుకు పుట్టించేవాడు. ఫార్మ్హౌజ్ వేదికగా ఈ అకృత్యాలకు పాల్పడ్డాడు. అయితే అతని ఆఫీసులో సీసీకెమెరాలను ఇన్‌స్టాల్ చేశాడు. ఆఫీసు నుంచి ఓ పెన్‌డ్రైవ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాంట్లో చాలా మంది మహిళలతో శృంగారం చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. సుమారు 58 మంది మహిళలతో అసభ్యకరంగా ఉన్న వీడియో క్లిప్‌లను గుర్తించారు.ఈ కేసును పరిశీలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఐపీఎస్ ఆఫీసర్ తేజస్విని సత్పుతే నేతృత్వంలో ఆ బృందం దర్యాప్తు చేపట్టింది. నిందితుడు అశోక్ ఖారత్ నుంచి సేకరించిన ఫోరెన్సిక్ ఆధారాలను నాసిక్ క్రైం బ్రాంచ్ పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. నాసిక్‌లోని కెనడా కార్నర్ ప్రాంతంలో నిందితుడు ఓ ఆఫీసును మెయిన్‌టేన్ చేశాడు. రియల్ ఎస్టేట్ డెవలపర్ బోర్డు పెట్టుకుని అతను నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. స్థానిక ప్రజల్లో అతనికి ఓ గొప్ప జ్యోతిష్కుడిగా పేరున్నది. అతనికి రాజకీయ రిలేషన్లు కూడా ఉన్నాయి. ఢిల్లీ స్థాయిలో పలుకుబడి ఉన్నట్లు భావిస్తున్నారు. మిర్‌గావ్ ప్రాంతంలో ఈషానేశ్వర్ ఆలయం అతని పేరుమీద ఉన్నది. అక్కడ జరిగే కార్యక్రమాలకు పెద్ద పెద్ద వ్యక్తులు వస్తుంటారు.నాసిక్ ఫార్మ్హౌజ్‌లో ఉన్న అశోక్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు పక్కా ప్లాన్ చేశారు. చాలా సీక్రెట్‌గా కోవర్ట్ ఆపరేషన్ చేపట్టారు. నిందితుడు ఇంటి ముందు డ్రామా ఆడి.. ఇంట్లోకి ప్రవేశించారు. అతని బెడ్‌రూమ్‌లోనే అతన్ని అరెస్టు చేశారు. రెయిడ్ సమయంలో ఓ పిస్తోల్, లైవ్ కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అతనికి చెందిన ఆలయంలో కూడా సోదాలు చేపట్టారు. అనేక అనుమానాస్పద డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో అతనికి చాలా రకాల ప్రాపర్టీలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో రాజకీయ కోణం కూడా ఉన్నది. జ్యోతిష్కుడు కావడం వల్ల అతని వద్దకు అనేక మంది రాజకీయవేత్తలు, సెలబ్రిటీలు వెళ్లినట్లు తెలుస్తోంది.

## కేరళ సీఎం విజయన్ ఆస్తుల విలువ కోటి రూపాయలే




లకేరళ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ తనకు రూ.1 కోటికిపైగా విలువ చేసే స్థిర, చరాస్తులే ఉన్నాయని ప్రకటించారు. ఆయన గురువారం రోజు ధర్మదామ్ అసెంబ్లీ స్థానంలో సమర్పించిన నామినేషన్ పేపర్లలో ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు రూ.45 లక్షలకుపైగా విలువ చేసే చరాస్తులు ఉన్నాయన్నారు. ఇందులో 80 గ్రాముల బంగారం, బ్యాంకు డిపాజిట్లు, కంపెనీల షేర్లు ఉన్నాయని తెలిపారు. కన్నూర్ అంతర్జాతీయ విమానాశ్రయంలోనూ తనకు వాటాలు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.ఇక రూ.56 లక్షలు విలువైన స్థిరాస్తులు ఉన్నాయని విజయన్ చెప్పారు. ఇందులో ఒక ఇంటితో పాటు పథిరియాద్ అంసోమ్ గ్రామంలో 78 సెంట్ల వ్యవసాయ భూమి ఉన్నాయన్నారు. తనకు, తన భార్యకు ఎలాంటి అప్పులూ లేవని ఆయన స్పష్టం చేశారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో తనకు రూ.5.33 లక్షల ఆదాయం, తన భార్యకు రూ.5.77 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. 2016 నుంచి ఇప్పటివరకు, పదేళ్ల పాటు కేరళ సీఎంగా వ్యవహరించిన పినరయి విజయన్‌కు కేవలం 1 కోటి రూపాయల ఆస్తులే ఉండటం గమనార్హం.సీఎం విజయన్ అఫిడవిట్‌లోని కీలక అంశాలివీ 1963లో థలస్సేరీలోని ప్రభుత్వ బ్రెన్నన్ కాలేజీలో సీఎం విజయన్ ఇంటర్ చేశారు. ఆయనపై 6 పోలీసు కేసులు ఉన్నాయి. వీటిలో ఒక అవినీతి నిరోధక చట్టం కేసు, మరొక ఈడీ కేసు ఉన్నాయి. 1ంగ్ దశలో ఉంది. మౌలిక వసతుల ప్రాజె పోటీచేస్తుండటం ఇది మూడోసారి. ఆయన గతంలో కుథుపారంబ స్థానం నుంచి మూడుసార్లు, తలిపారంబ స్థానం నుంచి ఒకసారి పోటీచేశారు. ధర్మదామ్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా వీపీ అబ్దుల్ రశీద్, బీజేపీ అభ్యర్థిగా కే రంజిత్ బరిలోకి దిగారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీపీ అబ్దుల్ రశీద్ వ్యవహరిస్తున్నారు.త్రిముఖ పోరుకు రంగం సిద్ధంకేరళలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ మార్చి 23న ముగియనుంది. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 26 వరకు ఛాన్స్ ఉంది. ఏప్రిల్ 9న పోలింగ్, మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతాయి. ఈసారి రాష్ట్రంలో త్రిముఖ పోరు జరగబో తోంది. ప్రస్తుతం సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) కూటమి, కాం గ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రం ట్ (యూడీఎఫ్) కూటమి బలంగా ఉన్నాయి. బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమి కూడా బలమైన పోటీ ఇచ్చేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. కమలదళంలో రాజీవ్ చంద్రశేఖర్, వి.మురళీధరన్ లాంటి కీలక నేతలు ఉన్నారు. ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమి సత్తాను చాటుకుంది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమకే కలిసొస్తుందనే విశ్వాసంతో ఈ కూటమి ఉంది.

## చంపేస్తామంటూ కేంద్ర మంత్రికి బెదిరింపులు



**న్యూఢిల్లీ:** కేంద్ర మంత్రి, రాష్ట్రీయ లోక్‌దళ్ చీఫ్ జయంత్ చౌదరి కి శుక్రవారంనాడు గుర్తు తెలియని నెంబర్ నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాలర్‌ను పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌కు చెందిన 'ఇస్మయిల్'గా గుర్తించారు. మంత్రి అధికారిక పర్యటన ప్లాన్‌ను అతను సంపాందించి బెదిరించినట్టు చెబుతున్నారు. ఈమేరకు ఢిల్లీ పోలీసులు ఫిర్యాదు నమోదు చేసుకున్నారు. మొత్తం వ్యవహారంపై పశ్చిమంబెంగాల్ పోలీసులు కూడా విచారణ ప్రారంభించారు.నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంలో స్కిల్ డవలప్‌మెంట్ శాఖ సహాయ మంత్రి (ఇండిపెండెంట్ చార్జ్)గా జయంత్ చౌదరి ఉన్నారు. ప్రాంతీయ పార్టీ అయిన ఆర్ఎల్‌డీ పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో బలంగా ఉంది. 2024 వరకూ అఖిలేష్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీతో ఆర్ఎల్‌డీ పొత్తు పెట్టుకుంది. చౌదరి తాతగారు, మాజీ ప్రధానమంత్రి చరణ్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో గత లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీతో ఆర్ఎల్‌డీ చేతులు కలిపింది. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించడంతో చౌదరి కేంద్ర మంత్రి అయ్యారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో ఆర్ఎల్‌డీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## బీజేపీతోనే పొత్తు.. ఊహాగానాలకు తెరదించిన పుదుచ్చేరి సీఎం



**తూత్తుకుడి:** పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు దగ్గం పడుతుండటంతో తూత్తుకుడిలోని తిరుచెందూరు ఆలయాన్ని పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి శుక్రవారంనాడు సందర్శించారు. బీజేపీతోనే ఎన్ఆర్ కాంగ్రెస్ పొత్తు ఉంటుందని, నామినేషన్ తేదీ కంటే ముందే సీట్ల పంపకాలు ఖరారు అవుతాయని ఈ సందర్భంగా చెప్పారు. ఆయన ప్రకటనతో పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమికి ఎన్ఆర్ కాంగ్రెస్ సారథ్యం వహించనుందనే విషయం స్పష్టమైంది. నామినేషన్ దాఖలుకు ముందు తిరుచెందూరు ఆలయాన్ని రంగస్వామి సందర్శించారు. ఈ ఎన్నికల్లో రెండు చోట్ల నుంచి ఆయన నామినేషన్ వేయనున్నట్టు తెలుస్తోంది.విజయ్ పార్టీతో పొత్తు ఊహాగానాలురంగస్వామి ఈసారి ఎన్నికల్లో ఎన్డీయేతో పొత్తు వదులుకుని నటుడు విజయ్ టీవీకే పార్టీతో పొత్తు పెట్టుకుంటారనే ఊహాగానాలు కొద్దిరోజులుగా వినిపిస్తూ వచ్చాయి. అయితే బీజేపీ వెంటనే రంగంలోకి దిగి ఎన్నికల ఇన్‌చార్జి, కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయను ప్రత్యేక విమానంలో పుదుచ్చేరి పంపింది. ఆయన దౌత్యం ఫలించింది.కాంగ్రెస్-డీఎంకే కూటమిలో ప్రతిష్టంభ.మరోవైపు, పుదుచ్చేరిలో కాంగ్రెస్, డీఎంకే మధ్య పొత్తుల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. గతంలో పుదుచ్చేరిలో సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్‌కు కాంగ్రెస్ సారథ్యం వహించింది. ఈసారి కూడా ఇందుకు పట్టుబడుతోంది. అయితే తమిళనాడు తరహాలోనే పుదుచ్చేరిలోనూ కూటమికి తామే సారథ్యం వహిస్తామని డీఎంకే బలంగా చెబుతోంది.23తో ముగియనున్న నామినేషన్ల గడువుపుదుచ్చేరిలో నామినేషన్ల గడువు ఈనెల 23వ తేదీ సోమవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పుదుచ్చేరిలో కాంగ్రెస్‌తో కూటమికి సంబంధించి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఒకటి రెండ్రోజుల్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఘోర రోడ్డు ప్రమాదంఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు.



**చెన్నై, మార్చి 20:** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డుపై వెళుతున్న ఇతర వాహనాలను ఢీకొట్టిన ఘటనలో 7 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. మరికొంతమంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన సేలం జిల్లాలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు కోయంబత్తూరు నుంచి సేలం బయలు దేరింది. బస్సు ఉత్తమ శోలపురం దగ్గర హైవేపై వెళుతుండగా అదుపుతప్పింది.

## ఆదవ్ అర్జున్ ఎవరో తెలీదు



**చెన్నై:** ఆదవ్ అర్జున్ ఎవరో తనకు తెలీదని రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ వ్యాఖ్యానించారు. తిరునల్వేలిలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రి పియూష్ గోయల్ ఒకటి, రెండ్రోజుల్లో రాష్ట్రానికి వచ్చే అవకాశముందని, ఆయన రాగానే కూటమిలో సీట్ల సర్దుబాటు చర్చలు కొలిక్కివస్తాయన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా ఎవరినీ బెదిరించాల్సిన అవసరం బీజేపీకి లేదన్నారు. ప్రభుత్వ ధనాన్ని దిగమింగిన వారు, అవినీతిపరులు, ఆదాయానికి మించి ఆస్తులు వెనకేసుకున్నవారే ఈడీ,ఐటీ లను చూసి భయపడుతుంటారని, విమర్శించారు.సినీ నటుడు విజయ్ పార్టీ ప్రారంభించక ముందే ఆయనపై ఈడీ, ఐటీ కేసులున్నాయని, అదేవిధంగా పదేళ్ల క్రితమే డీఎంకే నేతలు పలువురిపై అవినీతి కేసులు నమోదయ్యాయని, ఈ కేసుల ఆధారంగా వీరిని బీజేపీ బెదిరిస్తుందని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. టీవీకేతో తమ నేతలెవ్వరూ పొత్తుపై చర్చల్లో పాల్గొనలేదని, అసలు ఆ పార్టీ కో-ఆర్డినేటర్‌గా చెప్పబడుతున్న ఆదవ్ అర్జున్ ఎవరో కూడా తనకు తెలీదన్నారు.ఎన్డీయే కూటమి తరుపున త్వరలో కన్నియాకుమారి, కోయంబత్తూర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలకు ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతారని, అయితే తేదీ ఇంకా నిర్ణయించలేదన్నారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తదితర ముఖ్యనేతలు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనేందుకు అంగీకరించినట్లు తెలిపారు. చివరగా ఆయన తెలుగువారికి తెలుగులోనే ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# అభిశంసనతో సాధించేదేమిటి..?

సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్‌ఐఆర్ పక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్దతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ




విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు ఓట్లను తొలగించే ప్రక్రియ జరగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు.

ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఉంటుంది. ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూర్తి మద్దతుతో ఉండండతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది. మమతా బెనర్జీ కూడా సుప్రీంతో చివాట్లు తింది. ఇవన్నీ మరచి వీరు చేస్‌ఏ ప్రయత్నాలతో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే పని తప్ప మరోటి కాదని గుర్తించాలి. అలాగే అధికారంలో ఉంటూ మమతా బెనర్జీ లాంటి వారు రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడడం క్షమించరాని నేరంగా పరిగణించాలి.

# హార్మూజ్ విముక్తికి అమెరికా యత్నాలు


## ఇరాన్ బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం

## యూరోపియన్ దేశాలు సైతం మద్దతు

**వాషింగ్టన్/లండన్,మార్చి20:** హార్మూజ్‌పై పట్టుకు అమెరికా యత్నాలు ప్రారంభించింది. ఇరాన్ క్షిపణులను, డ్రోన్లు, బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతోంది. హార్మూజ్ విముక్తికి యూరోపియన్ దేశాలు సైతం మద్దతుగా ముందుకు సాగనున్నాయి. ప్రపంచ చమురు జీవనాడి హార్మూజ్ జలసంధిని తెరిచేందుకు కీలక పోరును అమెరికా మొదలుపెట్టింది. ఇందుకోసం తీర ప్రాంతంలో ఇరాన్ మోహరించిన క్షిపణి లాంచర్లు, డ్రోన్లు, బోట్లు వంటి లక్ష్యాలను ఛేదించేందుకు తక్కువ ఎత్తులో ఎగిరే అపాచీ అటాక్ హెలికాప్టర్లు , తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలను రంగంలోకి దింపినట్లు అమెరికా సైనికాధికారులను ఉటంకిస్తూ కథనంలో వెల్లడించింది. అమెరికా ఛైర్మన్ ఆఫ్ ది జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డాన్ కెయిన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. ఈ జలసంధిలో ఇరాన్ సీమైన్స్, బోట్స్, మిసైల్స్ నుంచి ఎదురయ్యే ప్రమాదాల్ని అరికట్టేందుకు ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని దిగ్బంధిస్తూ ఇరాన్ పరిచిన ఉచ్చులను పూర్తిగా తొలగించడానికి వారానికి పైగా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ జలసంధి మూసివేతతో చమురు ధరలు 119 డాలర్లను తాకిన విషయం తెలిసిందే. భారీ ఆయుధాలతో ఎ-10 యుద్ధ విమానాలకు తోడు అపాచీ అటాక్ హెలికాప్టర్లను కూడా పంపించింది. ఇవి హార్మూజ్ జలసంధిపై అతితక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రులక్ష్యాలను మట్టుబెడుతున్నాయి. ఎ-10 యుద్ధ విమానాలు దక్షిణ తీర ప్రాంతాల్లోని ఇరాన్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్టలను లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో తమ మిత్ర దేశాలు కొన్ని అటాక్ డ్రోన్లను ఎదుర్కోవడానికి అపాచీ హెలికాప్టర్లను రంగంలోకి దించినట్లు జనరల్ డాన్ కెయిన్ వెల్లడించారు. అయితే.. ఆ దేశాల పేర్లు చెప్పేందుకు నిరాకరించారు. వాస్తవానికి కొన్నాళ్ల నుంచే ఎ-10, అపాచీ హెలికాప్టర్లు ఈ పనిచేస్తున్నట్లు చెప్పారు. వీటికి అండగా ఇప్పటికే ఆ ప్రాంతంలో ౧÷టైర్ జెట్లు కూడా పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు 120 నౌకలను పేల్చేసినట్లు రక్షణ మంత్రి పీట్‌హెగ్సెత్ వెల్లడించిన విషయం తెలిసిందే. అమెరికా ఎ-10 విమానాలను పదాతి దళాలకు క్లోజ్‌ఎయిర్ సపోర్ట్ మిషన్ల కోసం నిర్మించారు. తాజాగా ఇప్పుడు వాటిని నౌకలను ధ్వంసం చేయడానికి వినియోగిస్తున్నారు. దీని ముక్కుపై 30 ఎంఎం గన్ ఉండగా.. రెక్కలపై బాంబులు అమర్చి ఉంటాయి. అమెరికా ఎ-10 విమానాలు జోర్డాన్ కేంద్రంగా ఉన్నాయి. వీటిని గతంలో ఐసిస్‌పై ఆపరేషన్లకు వాడారు. ఇప్పటికే దాదాపు 2,200 మంది అమెరికా మెరైన్ కమాండోలు ఇరాన్ యుద్ధంలో పాల్గొనేందుకు బయల్దేరారు. వీరు ఇరాన్ దక్షిణతీరంలోని ద్వీపాలను స్వాధీనం చేసుకొని హార్మూజ్ జలసంధిపై పట్టు సాధించాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది. ఇదిలావుంటే హార్ముజ్ జలసంధి రక్షణ ప్రయత్నాల్లో చేరేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అలాగే ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి చర్యలు తీసుకుంటామని ఐరోపా దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ మరియు కెనడాలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. గల్ఫ్‌లో నిరాయుధ వాణిజ్య నౌకలపై ఇరాన్ ఇటీవల జరిపిన దాడులను, చమురు మరియు గ్యాస్ సహా పౌర మౌలిక సదుపాయాలపై జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటన పేర్కొంది. హార్ముజ్ జలసంధిని మూసివేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తీవ్రమవుతున్న ఘర్షణ పట్ల మేము తీవ్రంగా ఆందోళన వ్యక్తం




చేస్తున్నాము. ఇరాన్ తన బెదిరింపులను, డ్రోన్ మరియు క్షిపణి దాడులను, వాణిజ్య నౌకాయానానికి జలసంధిని అడ్డుకునే ఇతర ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2817కు కట్టుబడి ఉండాలని పిలుపునిస్తున్నామని పేర్కొంది. జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి తగిన ప్రయత్నాలకు సహకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. సన్నాహక ప్రణాళికలో నిమగమైన దేశాల నిబద్ధతను మేము స్వాగతిస్తున్నామని ప్రకటన పేర్కొంది. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సమన్వయంతో విడుదల చేయడానికి అధికారం కల్పించిన అంతర్జాతీయ ఇంధన సంస్థ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. ఉత్పత్తిని పెంచడానికి కొన్ని ఉత్పాదక దేశాలతో కలిసి పనిచేయడంతో సహా, ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి ఇతర చర్యలు తీసుకుంటామని పేర్కొంది.



# ముగిసిన రంజాన్ ఉపవాసాలు

### - నేడు పవిత్ర రంజాన్ పండగ


**హైదరాబాద్,మార్చి20:** పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. చివరి శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గురువారం నెలవంక దర్శనం లేకపోవడంతో శుక్రవారం నెలవంక ఆధారంగా శనివారం రంజాన్ పండగను నిర్ణయించారు. దీంతో నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి పండగను జరుపకోబోతున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి ప్రార్థనలు ఆచరించారు. ఖురాన్ పఠించారు. ముఖ్యంగా ఈ మాసంలో దానధర్మాలు విరివిగా చేస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఆత్మ పరిశీలనకు, స్వీయ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇలా నెల రోజుల ఉపవాసాల ఆనంతరం నెలవంక కనిపించిన తర్వాత ఈద్ అల్ ఫితర్ అంటే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతిముఖ్యమైన పండుగల్లో రంజాన్ అత్యంత ప్రధానమైనది. ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రంజాన్ పండుగను ఆచరించారు. ముస్లిం ఆచరించే చంద్రమాన క్యాలెండర్‌లో రంజాన్ లేదా రమాదన్ అనేది తొమ్మిదో నెల. ఈ రంజాన్ పండుగ ఆధ్యాత్మిక చింతన, దానధర్మాలు, క్రమశిక్షణ వంటి వాటికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు. సాధారణంగా సౌదీ అరేబియాలో నెలవంక కనపించిన తర్వాతి రోజు భారత్‌లో రంజాన్ మాసంప్రారంభం కావడం అనేది ఆనవాయితీగా వస్తోంది. ఇక రంజాన్ పండుగ మార్చి 20 తేదీన నెలవంక దర్శనం ఆధారంగా జరుపుకుంటున్నారు.



# మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు

- అమెరికా ,ఇజ్రాయిల్‌లకు మద్దతు ఇస్తే దాడులు తప్పవు
- గల్ఫ్ దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు

**టెహ్రాన్,మార్చి20:** మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన తరుణంలో, ఇరాన్ తన పొరుగు దేశాలకు కీలక విజ్ఞప్తి చేస్తూనే పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. తమపై దాడులు చేయడానికి అమెరికాకు, ఇజ్రాయెల్‌కు తమ భూభాగాలను లేదా సైనిక స్థావరాలను ఉపయోగించుకోనివ్వవద్దని పశ్చిమాసియా దేశాలను ఇరాన్ కోరింది. ప్రస్తుత సంక్షోభానికి ప్రాంతీయ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే ముఖ్య కారణమని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ స్థావరాల నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. ఏ దేశం కూడా తన భూభాగాన్ని వేరొక దేశంపై దాడి చేయడానికి మూడవ పక్షానికి ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇవ్వకూడదని ఇరాన్ గుర్తు చేసింది. అమెరికా దాడులకు సహకరించే లేదా సౌకర్యాలు కల్పించే దేశాలను కూడా దురాక్రమణలో భాగస్వాములుగానే పరిగణిస్తామని, అటువంటి స్థావరాలు తమకు 'లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ హెచ్చరించారు. తమ సార్వభౌమాధికారంపై దాడులు జరిగితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం తమను తాము రక్షించుకునే హక్కు తమకు ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. సౌదీ అరేబియా వంటి దేశాలు చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో అస్థిరతకు అమెరికా, జియోనిస్ట్ (ఇజ్రాయెల్) శక్తులే కారణమని ఇరాన్ విమర్శించింది.


May this Eid brings you joys unlimited, may all your wishes come true on this holy day and may you and your family be blessed by the grace of Allah.
Eid ul-Fitr Mubarak!
EID
MUBARAK
Let's Stop COVID-19
Stay Home
Stay Safe
S.J.H Syeds Family

## సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన సర్పంచ్ దర్ర రమ్య



**ములుగు జిల్లా, వెంకటాపురం మండలం మార్చి 20 :**ములుగు జిల్లా, వెంకటాపురం మండలం.వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని యండ్ల శివకుమార్ ఇంటి దగ్గర నుండి అంగాల రమేష్ ఇంటివరకు 10 లక్షల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైనటువంటి సిసి రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ.. వి ఆర్ కె పురం గ్రామస్తులు వీధిలో సిసి రోడ్లు లేదని నేను జడ్పిటిసి గా ఉన్నప్పుడు నా దృష్టికి తీసుకురాగా మెజర్మెంట్ తీసుకొని సంబంధిత అధికారులకు పంపించామని తెలియజేశారు. వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ ని పార్టీలకతీతంగా అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేయాలని సర్పంచ్ కి,పాలకవర్గ సభ్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు బాలసాని వేణుగోపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడేం సాంబశివరావు, మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, విబిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,
రామకృష్ణ, బాలసాని మధు,ఉప సర్పంచ్ పూనేం రాజేశ్వరి, వార్డు సభక రమాదేవి, సభక జ్యోతి, దర్ర రవి, బద్ది ప్రశాంత్, చెరుకూరి అజయ్, నాయుడు , కళాధర్, ఆంజనేయులు, శ్రీను, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోత్కపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**ఓదెల : మార్చి 20 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి లో ఉగాదినీ పురస్కరించుకుని ఎస్సీ మాదిగ కులస్తులు అందరు పండగ వాతావరణం తో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం లో సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరు సంతోషంగా ఉండాలని పోచమ్మ తల్లిని కోరుకోవడం జరిగింది. కార్యక్రమం లో కులస్తులు అందరు పాల్గని వేడుక చేసుకోవడం జరిగింది.

## ఓదెలలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావుకు ఘన సన్మానం



**ఓదెల : మార్చి 20 :** పెద్దపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి అయిలయ్య యాదవ్ .సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ఆయన మరింత ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఐదవ రాష్ట్ర మహాసభ

**- మహా సభ పోస్టర్లు విడుదల చేసిన కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్**

**- అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు**



**కొమరంబీమ్ఆసిఫాబాద్ :మార్చి 20,** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఐదవ రాష్ట్ర మహాసభ కరపత్రాలను జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..2026 మార్చి 24,న సూర్యాపేట జిల్లా లో నిర్వహించే సమాచార హక్కు రక్షణ చట్టం -2005 సొసైటీ ఐదవ రాష్ట్ర మహాసభకు ఆర్టిఐ కార్యకర్తలు, సొసైటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, ఆర్టిఐ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విస్తృతంగా చర్చించి, అట్టి సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం, అధికారుల వద్దకు తీసుకువెళ్లి, రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం మరింత బలోపేతం గా అమలు కావడానికి నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి కృషి చేయడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిప్పిరి.చరణ్ దాస్, భీమేష్, సమీర్, హరీష్, ప్రశాంత్, జిల్ల గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎఫ్ ల్ న్ రీడింగ్ ఛాంపియన్ పోటీలు




**ఓదెల : మార్చి 20 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఓదెల లో ఎం ఈ ఓ రమేష్ ఆధ్వర్యం లో మండల స్థాయి ఎఫ్ ల్ న్ రీడింగ్ ఛాంపియన్ పోటీలు నిర్వహించారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రీ ప్రైమరీ ఒక గ్రూప్ 1వ,2వ తరగతి ఒక గ్రూప్3వ,4వ, 5వ తరగతులకు ఒక గ్రూప్ 3 గ్రూపులుగా విభజించి తెలుగు, ఆంగ్ల భాషల లో
1.వాయిస్ మాడ్యులేషన్ 2.పంచువేషన్ మార్క్స్
3.ముఖ కవళికలు4.బాడీ లాంగ్వేజ్ నాలుగు రౌండ్ల నిర్వహణ ద్వారా విజేతలను నిర్ణయించినట్లు ఎంఈఓ రమేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారు అని తెలిపారు.
గెలుపొందిన విద్యార్థులకు, వారి పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి లో కూడా ఉత్తమ ప్రతిభ చూపే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల చేత సాధన చేయించాలని కోరారు.ఇట్టి పోటీల్లో విజేతల వివరాలు.
ప్రీ ప్రైమరీ గ్రూప్ విజేతలు.1వ . ప్రహర్శని కొలనూర్
2వ. వింధ్య కొలనూర్ 1వ,2వ తరగతి ఒక గ్రూప్ విజేతలు
తెలుగు :- కే .శాన్విత 1వ తరగతి ఎం పి యూ పి స్ పెద్ద కొమిరె ఇంగ్లీషు:- ఎండీ . ఆయేషా 2వ తరగతి ఎంపీపీస్ కొలనూర్3వ,4వ, 5వ తరగతులకు ఒక గ్రూప్.
తెలుగు :- వి . వర్షిత్ 5వ తరగతి ఎంపీ యూ పి స్ నమ్సాని పల్లెఇంగ్లీషు:- ఆర్ . శాంభవి 4వ తరగతి ఎం పి యూ పి స్ ఉప్పరపల్లి కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలు గా
ఆర్ . మొండయ్య, రాములు ,శోభారాణి, శ్రీనివాస్, వ్యవహరించారు.కార్యక్రమం లో పొత్కపల్లి కాంప్లెక్స్ హేచ్ ఎం సాంబయ్య , ఓదెల కాంప్లెక్స్ హేచ్ ఎం పద్మా, వివిధ పాఠశాల హేచ్ ఎం లు సి ఆర్ పి లు ఓదెల మండలం లోని ప్రైమరీ పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షల్లో కఠిన నిబంధనలు... 'జీరో మొబైల్ జోన్' అమలు



**హైదరాబాద్: మార్చి 20,** రాష్ట్రంలో జరుగుతున్న పదోతరగతి పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఎగ్జామ్ సెంటర్లలోకి మొబైల్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను పూర్తిగా నిషేధిస్తూ 'జీరో మొబైల్ జోన్' విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది.
ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ పీవీ శ్రీహరి గురువారం డీఈవోలకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిబంధనలు కేవలం విద్యార్థులకే కాకుండా ఇన్విజిలేటర్లు, టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందికీ వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి ఎవరూ మొబైల్స్ తీసుకెళ్లరాదని ఆదేశించారు.నిజామాబాద్ జిల్లాలో పరీక్ష జరుగుతున్న సమయంలోనే ప్రశ్నాపత్రం ఫోన్ ద్వారా బయటకు రావడం తీవ్రంగా పరిగణించిన అధికారులు, ఈ కొత్త నియమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై పరీక్షా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ప్రతిరోజూ విధుల్లో చేరే ముందు తమ వద్ద ఎలాంటి ఫోన్ లేదా ఎలక్ట్రానిక్ పరికరాలు లేవని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రత్యేకంగా డే-వైజ్ డ్యూటీ రిజిస్టర్‌లో సంతకం చేయాల్సి ఉంటుంది.
సంతకం చేసినప్పటికీ సిబ్బంది వద్ద ఫోన్లు ఉన్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ గుర్తిస్తే, దాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఫోన్లను వినియోగిస్తే 1997 తెలంగాణ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అదనంగా సీసీఏ నిబంధనల ప్రకారం శాఖాపరమైన కఠిన చర్యలు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు.సిబ్బంది చేసిన తప్పులకు చీఫ్ సూపరింటెండెంట్లను వ్యక్తిగతంగా బాధ్యులను చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై శుక్రవారం ఎగ్జామినేషన్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## షెడ్యూల్ ఏరియా సాధన న్యాయ పోరాట దీక్షకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి జయరాం పొంగి

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,మార్చి 20,:**16వ రోజు షెడ్యూల్ ఏరియా సాధన న్యాయ పోరాట దీక్షలో భాగంగా బుధవారం జగ్గుదొర వలస గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా గిరిజనులు చేపడుతున్న నిరాహార దీక్ష కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ జయరాం పాంగి ( ఎంపీ, ఎక్స్ మినిస్టర్, డిపిబిపి చైర్మన్ - ఇండియా) జగ్గు దొర వలస విచ్చేసి ఉన్నారు. ఆయన కార్యక్రమంలో భాగంగా గా మాట్లాడుతూ, చట్ట ప్రకారం కోర్టు ఇచ్చిన తీర్పుని ఇచ్చిన గడువులోపు అమలు చేయాలి అమలు చేయకపోతే కోర్టు ధిక్కరణ కింద లెక్కకడుతూ సుప్రీంకోర్టుకి వెళ్ళవచ్చు అని, ఈ సమస్యను భారత రాష్ట్రపతి అయిన ద్రౌపది ముర్ము దగ్గరికి, అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరికి కూడా తీసుకు వెళ్తానని చెప్పి అన్నారు. అలాగె మనమంతా కలిసి ఢిల్లీ వెళ్లి మన సమస్యని వారికి తెలియజేద్దామని అన్నారు. ఒకప్పుడు మనమంతా ఒరిస్సా రాష్ట్రంలోని గంజాం జిల్లాలో భాగంగా ట్రైబల్ బెల్ట్ అంతా ఒక ప్రాంతంగా వైజాగ్ పట్టణం లో ఉండే వాళ్ళం. రాను రాను రాష్ట్రం బై ఫర్ కేషన్ తర్వాత విడిపోయాం, అయినా కూడా మనమంతా ఒకే తల్లి బిడ్డలం. కాబట్టి మీ సమస్య కూడా మా సమస్య. షెడ్యూల్ ఏరియా సమస్యను ఏ ప్రభుత్వాలు పరిష్కరించడానికి ముందుకు రావడం లేదు కాబట్టి, మనమంతా కూడా ఒరిస్సా నుండి నాలుగు జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ నుండి రెండు జిల్లాలు కలిపి ఒక కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొని ఒక స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు మీ ఆంధ్ర రాష్ట్రంలో, పార్వతీపురం మన్యం జిల్లాలో గల 14 మండలాలకు ఐదవ షెడ్యూల్ సమస్య ఉంది కాబట్టి, స్వయం ప్రతిపత్తి గల ఒక గిరిజన రాష్ట్రంగా ఏర్పడితే మనకి రాజ్యాంగంలోని ఆరవ




షెడ్యూల్ లో పొందుపరిచిన హక్కులన్నీ మనకి కల్పించబడతాయి. కాబట్టి గిరిజనులంతా ఏకమై ఒక తాటికి రావలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పి జయరామ్ పాంగీ మాట్లాడారు. ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ అయినటువంటి నిమ్మక జయరాజు మాట్లాడుతూ. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 1496 గ్రామాల లిస్టు ని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెబ్సైట్లో పొందుపరచడానికి ప్రభుత్వానికి ఇచ్చినటువంటి గడువు తీరడానికి ఇంకా రెండు వారాలు మాత్రమే మిగిలి ఉందని, ఏప్రిల్ ఒకటవ తేదీ లోపు షెడ్యూల్డ్ ఏరియా లిస్టు ని పొందుపరచాల్సిన అవసరం ఉందని. ఒకవేళ అలా జరగని పక్షంలో గిరిజనుల నుండి తిరుగుబాటు తప్పదని, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడి చేస్తామని తెలియజేశారు. న్యాయ పోరాటంతో పాటు ధర్నా చేయడానికి కూడా వెనకాడబోమని అన్నారు. కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ నాయకులు రాయల సుందర్ రావు , ఆదివాసి ఐక్య వేదిక అధ్యక్షులు గేదెల రామకృష్ణ , ఏపిఎస్ ఏఎస్ఎస్ అధ్యక్షులు నిమ్మక సింహాచలం , ఏ జెఎసి మన్యం జిల్లా వైస్ చైర్మన్ కొండ గొర్రె ఉదయ్ కుమార్ , ఐ టి డి ఎస్ అధ్యక్షులు టీవీఎస్ రాము,
మండల గిరిధర్ రావు, ముప్పల పుష్పారావు, నిమ్మక అన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు ప్రజల దశాబ్దాల కల నెరవేరింది...

**- 100 పడకల ఆధునిక ఆసుపత్రిని ఘనంగా ప్రారంభించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మార్చి 20** సాలూరు టౌన్ ఇంకా నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ, దశాబ్దాల కల నెరవేరింది. అత్యుత్తమ వైద్య సేవలను స్థానికులకు అందుబాటులోకి తీసుకువస్తూ, సుమారు రూ. 17 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల అత్యాధునిక ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం అత్యంత ఘనంగా ప్రారంభించి, ప్రజలకు అంకితం చేశారు. 2019లో ఎమ్మెల్సీగా ఈ ఆసుపత్రి భవనానికి భూమిపూజ చేసి, నేడు కూటమి ప్రభుత్వంలో మంత్రిగా అదే ఆసుపత్రిని ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆసుపత్రి పనుల పూర్తికి అదనంగా మరో కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గిరిజన ప్రాంతాలకు సంజీవని లాంటిదని అన్నారు. గతంలో కేవలం 30 పడకలకే పరిమితమైన పాత ఆసుపత్రి వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, అత్యవసర పరిస్థితుల్లో 60 కిలోమీటర్ల దూరంలోని విజయనగరం లేదా 120 కిలోమీటర్ల దూరంలోని విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేశారు.సకాలంలో వైద్యం అందక ఒక్కోసారి ప్రాణాపాయ స్థితి వచ్చేదని అన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా సాలూరుతో పాటు పాచిపెంట, మక్కువ, రామభద్రపురం మండలాల్లోని సుమారు లక్ష మంది గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఒడిశా సరిహద్దు ప్రాంత వాసులకు కూడా ఇది అత్యవసర సేవల కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో, అనారోగ్యంతో



బాధపడుతున్న పేదలకు అండగా నిలుస్తూ సుమారు రూ. 2 కోట్ల విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులను పరుగులు పెట్టించి, యుద్ధ ప్రాతిపదికన ఈ ఆసుపత్రిని సిద్ధం చేశామని ఆమె పేర్కొన్నారు.
జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి
మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటికీ అనారోగ్యం వస్తే నాటు వైద్యం లేదా సంప్రదాయ చికిత్సల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. అటువంటివి మాని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. మన ప్రాంతంలో ఏరియా ఆసుపత్రితో పాటు సుమారు 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రతి సచివాలయ పరిధిలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని గుర్తుచేశారు. వైద్యులు ప్రతి నెలా గ్రామాలకు వచ్చి తనిఖీలు చేస్తున్నారని, కాబట్టి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే వైద్యం పొందవచ్చన్నారు. గిరిజన ప్రాంతాల నుండి వచ్చే రోగులకు కేవలం మందులు ఇచ్చి పంపడం కాకుండా, వ్యాధి రావడానికి గల మూల కారణాన్ని గుర్తించి చికిత్స అందించాలన్నారు. రోగులతో కనీసం రెండు మూడు నిమిషాలు మాట్లాడి, వారి ఆహారపు అలవాట్లు, జీవనశైలిని తెలుసుకోవడం ద్వారా వారికి మరింత మెరుగైన సేవలు అందించవచ్చని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ మౌలిక సదుపాయాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరినప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు.

### హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఆధునిక సౌకర్యాలు,నిపుణులైన వైద్యులతో అందుబాటులోకి వచ్చిన ఈ ఆసుపత్రి సాలూరు నియోజకవర్గ ఆరోగ్య రంగంలో ఒక మైలురాయిగా నిలవనుంది. మా ప్రాంతానికి ఇది ఎంతో అవసరమైన సదుపాయం అంటూ స్థానిక ప్రజలు, గిరిజనులు మంత్రి కృషిని కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి.నాగభూషణ రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విఆర్ మీనాక్షి ఇతర వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట కండక్టర్ కుటుంబానికి రూ. 5,21,936 లక్షలు ఆర్థిక సహాయం అందజేత

**-ఆర్టీసీలో హెల్పింగ్ హ్యాండ్స్ ఏర్పాటు**
**: డాక్టర్ గొలనకొండ వేణు**




**నర్సంపేట: 20 మార్చి :** ఇటీవల నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా, యావత్తు రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు రికార్డు స్థాయిలో మొట్ట మొదటి సారిగా ఆ కుటుంబానికి 5 లక్షల 21 వేల 936 రూపాయలను గొలనకొండ వేణు ఆధ్వర్యంలో శుక్రవారం అందించి స్ఫూర్తిగా నిలిచారు.వరంగల్ జిల్లా సంగెం మండలం పల్లారుగూడ గ్రామానికి చెందిన బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ నర్సంపేట డిపోలో గత 15 సంవత్సరాలుగా కండక్టర్ గా పని చేశాడు. జనవరి 20న అతను బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించాడు. ఎంతో భవిష్యత్తు గల అట్టి యువకుడు చనిపోవడంతో అతని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. అభం శుభం తెలియని ఇద్దరు చిన్న పిల్లలు ఆద్య (9), అభినవ్ (7), భార్య భవాని దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. వీరి యొక్క కుటుంబ పరిస్థితికి చలించిన అదే డిపోకు చెందిన డాక్టర్ గొలనకొండ వేణు తన ఫోన్ పే నెంబర్ తో రాష్ట్రానికి సంబంధించిన పలు ఆర్టీసీ వాట్సాప్ గ్రూపులలో చేరవేసి సహాయం కోరారు.దీనికి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మానవతమూర్తులు ముందుకు వచ్చి స్పందించారు. సుమారు 85 డిపోల నుండి 1,000 మందికి పైగా అత్యధిక సంఖ్యలో స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. అంతే కాకుండా ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు కూడా స్పందించారు. వీరికి తోడు అద్దె బస్సు డ్రైవర్లు, ఇతరులు కూడా మానవత్వంతో ముందుకు వచ్చి ఔదార్యం చాటారు.5 లక్షల రూపాయలను భవిష్యత్తులో రాజ్ కుమార్ కూతురు ఆధ్య పెళ్లి నిమిత్తం నర్సంపేట పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేశారు. మిగతా రూ. 21,936 రూపాయలను భార్య భవానీకి అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ప్రతి ఒక్కరికి వేణు కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో " హెల్పింగ్ హాండ్స్" ( ఆర్టీసీ ఉద్యోగుల ఆపన్న హస్తం ) ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొలనకొండ వేణు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన "హెల్పింగ్ హ్యాండ్స్" రాష్ట్ర కమిటీని ప్రకటించారు. భవిష్యత్తులో క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలను లక్షల్లో ఆదుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. దీనికి ప్రతి నెల ఆర్టీసీ ఉద్యోగుల నుండి 50 రూపాయలను కోరుతున్నాడు.ఈ కార్యక్రమంలో యాసం రంజిత్ యాదవ్, ఎ.యుగేందర్, సంతోష్ కుమార్ లకావత్, వై.నాగరాజు, ముత్యాల రవీందర్, కందికొండ మోహన్, వేమునూరి గణేష్, ఎన్సీఈ రాజు, ఎం. ఎస్. రావు, పెద్ది రవీందర్, బొడిగె రాజు, మంద రాజు, కేఎస్. రావు, నల్ల శ్రీనివాస్, జె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు.. ఏయే శాఖకు ఎంతంటే




**హైదరాబాద్ : మార్చి 20, :** మార్చి 20, 2026న విడుదలైన రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు గణనీయమైన కేటాయింపులు జరిగాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.33,688 కోట్లు, రైతు సంక్షేమానికి రూ.23,179 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.21,285 కోట్లు, విద్యా రంగానికి రూ.26,674 కోట్లు, వైద్య రంగానికి రూ.13,679 కోట్లు కేటాయించారు. అలాగే, పట్టణాభివృద్ధికి రూ.17,907 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.22,615 కోట్లు, శాంతి భద్రతలకు రూ.11,907 కోట్లు, రవాణా శాఖకు రూ.12,759 కోట్లు కేటాయింపులు జరిగాయి. గృహ నిర్మాణం, పరిశ్రమలు, పర్యాటకం, చేనేత, పశు సంవర్ధక, కార్మిక, మహిళా శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ రంగాలకు కూడా నిధులు కేటాయించారు.

# సాలూరు నెయ్యల వీధి లో శ్రీ సీతారామ వసంత నవరాత్రి మహోత్సవాలు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,మార్చి 20,** జై శ్రీరామ్! జై బై శ్రీరామ్ అంటూ ఊరూ వాడ అంతటా భక్తి పారవశ్యం తో తరిస్తున్నారు.గత మూడున్నర దశాబ్దాలుగా సాలూరుపట్టణం నెయ్యలవీది లోశ్రీ సీతారామ వసంత నవరాత్ర మహోత్సవాల కు
ఉగాది రోజు నుండి ప్రారంభమయ్యే, ప్రతిష్ట,అంకురార్పణ, కలశా స్థాపన, ఈత్యాది కార్య క్రమాలకు, ఇన్సూరెన్స్ఎంప్లాయీస్ పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి టెక్కలి ధర్మా రావు, ధన లక్ష్మి దంపతులు చే నవరాత్రులు కు శ్రీకారం
చుట్టబడి,మార్చి 27, 28తేదీలలో జరిగే కళ్యాణం తదుపరి
పట్టాభిషేకం కార్యక్రమంతో ముగింపు జరుగుతుందని మన లక్ష్యం దినపత్రిక కు తెలిపారు.

# గురజాడ కళాభారతిలో ఉగాది సంబరాలు



**విజయనగరం జిల్లా,విజయనగరం, మార్చి 19**
విజయనగరం సిటీలోని గురజాడ కళాభారతి వేదికగా ఉగాది సంబరాలు అంబరాన్నంటాయి. జి.టి.పి.ఎల్. మైత్రీ మీడియా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా రెండు కొత్త ఛానెళ్లను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, జి.టి.పి.ఎల్ .మైత్రీ మీడియా ఎం.డి. చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ఘనంగా ప్రారంభించారు.
కొత్త ఛానెళ్ల సందడిమైత్రీ మీడియా తన సేవలను మరింత విస్తరిస్తూ 22, 23 నంబర్లతో ఎం.ఎం. ప్రైమ్, ఎం.ఎం. విశాఖ ఛానెళ్లను అందుబాటులోకి తెచ్చింది. వీటి ప్రారంభోత్సవం అనంతరం సిరమ్మ మాట్లాడుతూ, ప్రేక్షకులకు మరింత నాణ్యమైన వినోదాన్ని, సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ ఛానెళ్లు పనిచేస్తాయని పేర్కొన్నారు.లక్కీ డ్రా విజేతలకు బహుమతులుమహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన హౌసీ పోటీల విజేతలను సిరి సహస్ర లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. గెలుపొందిన మైత్రీ మీడియా ప్రేక్షకులకు ఆమె స్వయంగా బహుమతులు అందజేశారు. షార్ట్ ఫిలిం ట్రైలర్ లాంచ్
విజయనగరం జిల్లాకు చెందిన రాజేష్ తీసిన డైరెక్టర్స్ హబ్ షార్ట్ ఫిలిం ట్రైలర్ ను సిరమ్మ లాంచ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన జిల్లాకు చెందిన రాజేష్ షార్ట్ ఫిలిం ట్రైలర్ తీయడం నాకు ఎంతో ఆనందంగా ఉందని రాజేష్ ను అభినందించారు.పుస్తకావిష్కరణనిమ్మాది ఉపేంద్ర ఫౌండర్ అండ్ సిఇఓ రచించిన స్టాక్ మార్కెట్, ఫైనాన్స్‌కు సంబంధించిన 5 సిరీస్ పుస్తకాలను సిరమ్మ ఆవిష్కరించారు. ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించే ఇలాంటి పుస్తకాలు నేటి యువతకు ఎంతో అవసరమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.
అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలుఉగాది వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కోలాటం , రేలారే రేలా, కూచిపూడి భరతనాట్యం, ఫ్యాషన్ షో మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ మైత్రి మీడియా మెగా హౌసీకి విలువైన బహుమతులను బడ్డుకొండ ప్రదీప్ నాయుడు (సిరి సహస్ర కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్), డి. గౌరీ శంకర్ (గ్రీన్ సోలార్), అల్లూరి సూర్యనారాయణ రాజు (నిమ్స్ హాస్పిటల్స్ ),దరిశివుడి రమేష్ (ఎన్ఆర్ఐ హాస్పిటల్ ), కెవి సత్యనారాయణమూర్తి (పవన్ గ్లోబల్ లాజిస్టిక్స్), దింతకుర్తి కళ్యాణ్ చక్రవర్తి ( శ్రీవారి ఫర్నిచర్స్), రవ్వా శ్రీను (రవ్వ బుక్ స్టోర్స్ ), డాక్టర్ ఆళ్ల శ్రావణి (ఆర్.ఎల్. క్లినిక్), తల్లూరి పూర్ణచంద్రరావు (భూమాత గ్రూప్స్), ప్రదీప్ కుమార్ (ఫర్నిచర్ జోన్), పవన్ కుమార్ (వైభవ్ ప్లేవుడ్స్), తోటవాసు ( శ్రీ మిషన్ సెంటర్ ), మనోజ్ కుమార్ జైన్ (మొబైల్ పేరడైజ్), శ్రీనివాస్ (భగవతి హోమ్ నీడ్స్), కిషన్ (మహావీర్ కలెక్షన్స్), కోరాడ గోవింద్ (గోవింద బ్యాగ్స్) స్పాన్సర్స్ గా అందజేశారు.
ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సోల్జర్స్ సభ్యులు, మైత్రీ మీడియా కార్యాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.

# ట్రినిటీ కాలేజీలో ఉగాది సందర్భంగా కవి సమ్మేళనం



**ఓదెల : మార్చి 20 :** పెద్దపల్లి జిల్లా ఉదయసాహితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు దాస్యం సేనాధిపతి ఆధ్వర్యంలో
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి లోని ట్రినిటి డిగ్రీ కళాశాల లో ఉగాది కవిసమ్మేళనం నిర్వహించినారు. కవి సమ్మేళనంలో ఓదెల మండల కేంద్రానికి చెందిన గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి పాల్గొని "శ్రమజీవి" అనే కవిత చదివి వినిపించారు, సందర్భంగా నిర్వాహకులు రవీంద్ర చారి ని శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఉగాది కవిసమ్మేళనం లో జిల్లాలోని 30 మంది పైగా కవులు, కయిత్రులు కవితాగానం లో పాల్గొన్నారు. సందర్భంగా రవీంద్ర చారి కి శుభాకాంక్షలు తెలిపి వివిధ సాహిత్య కార్యక్రమాలలో పాల్గొని ఓదెల గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ అన్నారు .

# నేడు పెంచికల్ పేట్ లో జరిగనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి తలండి మధుకర్



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :మార్చి 20 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం పరిదిలోని మోర్లిగూడ గ్రామంలోకొమరం బీమ్ చౌరాస్తా లోసమావేశం గొండ్వాన కోయ సంక్షేమ సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి తలండి మధు, ఆధ్వర్యంలో నిర్వహించారు.పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క కులోన్మాదహత్య కేసు దర్యాప్తుకై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలనే ప్రధాణ డిమాండ్ తో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జరగనునున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని, వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మొర్లిగూడ గ్రామపంచాయతీ జిల్లేడ గ్రామంలో లో కోయ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూశనివారం నాడు జరిగే సమావేశంలో బాధిత కుటుంబానికి సంఘీభావంగా న్యాయసాధనకై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాము.ముఖ్యంగా ఈ కింది డిమాండ్లపై చర్చిండం జరుగుతుంది.
నిందితుడు కెల్కారి జలపతి,అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను తక్షణం అరెస్టు చేసి విచారించాలి.
ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి నిందితుడికి కఠిన శిక్ష విధించాలి.బాధిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.ఐదు ఎకరాల భూమి తక్షణం మంజూరు చేయాలి.
లిఆదివాసీ మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలి.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సమ్మక్క కుటుంబ సభ్యులు,ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు,వామపక్ష పార్టీలు, దళిత బహుజన సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారు.
జిల్లేడ కొమురం భీం విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ గోండ్వానా కోయ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తలండి మధుకర్ నాయకులు గురిదాస్,తలండి ఎర్రయ్య,సుబ్బారావు,నాగయ్య, శ్రీకాంత్,బాపు, ప్రగతిశీల విద్యార్థి సంఘం కోట ఆనంద్, తదితరులు పాల్గొన్నారని
తలండి మధుకర్,గోండ్వానా కోయ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.9390210927, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# దాతల సహకారంతో గురుదక్షిణ నిత్యాన్నదానం ఏర్పాటు






**వరంగల్ జిల్లా: 20 మార్చి** వరంగల్ జిల్లా కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ప్రీమియర్ ఎనర్జీస్ చైర్మన్ సురేంద్ర పాల్ సింగ్ సలుజా భ్రాతృత్వంతో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం గురుదక్షిణ ఎన్జీవో వరంగల్ వారి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.
గురుదక్షిణ సంస్థ నిత్యఅన్నదానం పండ్లు ఫలహారాలు పంచభక్ష పరమాన్నంతో మహా అన్నదానం గత 4సంవత్సరాల నుండి నిర్వహిస్తుంది.ఉగాది పండుగ రోజు పంచ బక్ష పరమన్నాలుతో కుటుంబ సభ్యులు ఎంత దూరంలో ఉన్న కలిసి ఎంతో అనందంగా జరుపుకుంట్టరు. ఇలాంటి పండుగ పార్వదినాల్లో కూడా నిత్యాన్నదానంలో ఒక్కపూట భోజనం కోసం ఎదురు చూసే అనాధ అభాగ్యలు కడు పేదలు రోజు వారీ కూలీలకు కొనుక్కొని తినే స్తోమత లేని ప్రయాణికులు వృద్దులు అందులు వికలాంగులకు మానసిక స్థితి కోల్పోయిన వారికి దాతలు ముందుకొచ్చి మంది నుండి 150 200 మందికి భోజనం పెట్టుటకు సహాయం అందచేస్తున్నారు దాతలు సురేంద్ర పాల్ సింగ్ సలూజా ప్రీమియర్ ఫౌండేషన్ చైర్మన్ ఇలాంటి దాత్రు హృదయం కలిగిన దాతల సహాయంతో మాత్రమే ఈ నిత్యాన్నదానం కొనసాగుతుంది.సంస్థ నిర్వాహకులు ధనలక్ష్మి శ్రీనివాస్ 7382873955, 9392343822.

# 2027 ప్రపంచకప్‌నకు బీసీసీఐ భారీ ప్రణాళికలు


## జట్టు ఎంపిక, ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఐపీఎల్ ప్రదర్శనపై నిఘా

## 20 మందితో జాబితా సిద్ధంచేసిన బీసీసీఐ అధికారులు



2027 వన్డే వరల్డ్ కప్‌నకు ఇంకా ఏడాదిపైగానే సమయం ఉన్నప్పటికీ, బీసీసీఐ ముందుగానే జట్టు రూపకల్పనపై దృష్టి పెట్టింది. గత ఐసీసీ టోర్నీల్లో విజయాలు సాధించిన భారత జట్టు, ఈసారి కూడా ట్రోఫీపై కన్నేసింది.ఇటీవల భారత వన్డే, టెస్ట్ జట్లకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. అయితే అతని కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన మిశ్రమంగా ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ కోల్పోవడం, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఓటమి ఎదురవడం బీసీసీఐ ఆలోచనలను ప్రభావితం చేసింది.బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఐపీఎల్ 2026 మ్యాచ్‌లను జాగ్రత్తగా పరిశీలించనుంది. ప్రతి సెలెక్టర్ వారానికి కనీసం ఒక మ్యాచ్‌ను ప్రత్యక్షంగా లేదా టీవీ ద్వారా వీక్షిస్తూ ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు.అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఈ కమిటీ వరల్డ్ కప్‌నకు సరైన జట్టును ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించనుంది.వరల్డ్ కప్ కోసం బీసీసీఐ సుమారు 20 మంది ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేయాలని భావిస్తోంది. ఇందులో శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్ వంటి కీలక ఆటగాళ్లు ప్రధానంగా ఉంటారు.కొత్త ఆటగాళ్లను ఎక్కువగా ప్రయోగించకుండా, స్థిరమైన జట్టుతో ముందుకు వెళ్లాలనే ఆలోచన ఉంది.టెస్ట్ క్రికెట్‌లో ప్రయోగాలకు బీసీసీఐ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి బౌలర్లు ప్రధాన ఎంపికగా కొనసాగనున్నారు. ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌లో కూడా వీరే కీలకంగా ఉండనున్నారు.టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నారు. ఇటీవలి సిరీస్‌ల్లో వీరి ప్రదర్శన స్థిరంగా ఉండటం గమనార్హం. అయితే ప్రతి మ్యాచ్ వీరి కెరీర్‌కు కీలకంగా మారుతోంది. వరల్డ్ కప్ జట్టులో వీరికి స్థానం దక్కుతుందా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.భారత జట్టు ఈ ఏడాది జూన్‌లో ఆఫ్ఘానిస్థాన్‌తో ఒక టెస్ట్, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. ఈ సిరీస్ కూడా వరల్డ్ కప్ జట్టు ఎంపికపై ప్రభావం చూపే అవకాశం ఉంది. బీసీసీఐ ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేస్తుండటం భారత జట్టు సీరియస్‌నెస్‌ను చూపిస్తోంది. అనుభవం, యువత కలయికతో 2027 వరల్డ్ కప్‌కు బలమైన జట్టు సిద్ధం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# మ్యాచ్ విన్నర్లను తయారు చేస్తున్నారు: కైఫ్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సపోర్ట్ స్టాఫ్‌పై ఆ జట్టు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఆర్‌సీబీలో కొత్త శకం మొదలైందని, అక్కడ ఆటగాళ్లను కాకుండా మ్యాచ్ విన్నర్లను తయారు చేస్తున్నారని తెలిపాడు. జట్టులోని ప్రతి ఆటగాడితో ఫలితాన్ని రాబడుతున్నారని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా మార్చి 28(శనివారం) ఈ మ్యాచ్ జరగనుంది. అప్‌కమింగ్ సీజన్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మహమ్మద్ కైఫ్ ఆర్‌సీబీ జట్టును విశ్లేషించాడు. రూ.7 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో అర్థం కావడం లేదని, అతని కోసం దేవదత్ పడిక్కల్‌ను పక్కనపెడుతారా అనేది చూడాలన్నాడు. 'బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పిచ్.. బంతి బ్యాట్ మీదకు వచ్చేలా ఆడేవారికి, షాట్ మేకింగ్‌ను ఇష్టపడేవారికి, ఫాస్ట్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే బ్యాటర్లకు బాగా సహకరిస్తుంది. వెంకటేష్ అయ్యర్ వేగంగా వచ్చే బంతులను ఆడేందుకు ఇష్టపడతాడు. ప్రస్తుతం ఆర్‌సీబీ తుది జట్టులో తీవ్రమైన పోటీ ఉంది. వెంకటేష్ అయ్యర్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో నాకు తెలియదు. గత సీజన్‌లో దేవదత్ పడిక్కల్ చాలా బాగా రాణించాడు. పడిక్కల్, రజత్ పాటిదార్, విరాట్ కోహ్లీతో పాటు కోచ్‌ల గురించి మాట్లాడితే.. వారు జట్టులో ఒక అద్భుతమైన వాతావరణాన్ని సృష్టించారు. టీమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్ వంటి ఆటగాళ్లకు నిర్దిష్టమైన పాత్రలను అప్పగించారు. వారు కూడా మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. తమ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. ఆర్‌సీబీ కోచ్‌లు ఇప్పుడు కొత్త ఆటగాళ్లను తయారు చేస్తున్నారు. అదే ఆ జట్టులో కనిపిస్తున్న ప్రధాన మార్పు. ప్రధాన బౌలర్ హాజెల్ వుడ్ అందుబాటులో లేకపోవడం వల్ల ఆరంభంలో ఆర్‌సీబీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. కానీ ప్రస్తుత కోచింగ్ స్టాఫ్ ఎవరిని జట్టులోకి తీసుకువచ్చినా వారి నుంచి ఆశించిన ఫలితాన్ని రాబడుతున్నారు. గత సీజన్‌లో ఆరు, ఏడు సార్లు ప్రత్యర్థి జట్లను 150 పరుగుల లోపే కట్టడి చేశారు. ఇలా గతంలో ఎన్నడూ జరగలేదు. సుయాష్ వంటి ఆటగాడికి పెద్దగా అనుభవం లేకపోయినా.. అతని నుంచి మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు రాబట్టారు. కృనాల్ పాండ్యా తన బౌలింగ్‌తో మ్యాచ్‌లు గెలిపించాడు. రీప్లేస్‌మెంట్‌గా ఎవరు వచ్చినా వారి నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబడుతున్నారు. ఆటగాళ్లు తమ సామర్థ్యానికి మించి రాణించేలా ఆర్‌సీబీ కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారు.ఆర్‌సీబీ ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను ఆడించాలనుకుంటే ఒక పేసర్‌ను వదులుకోవాల్సి వస్తుంది.



# వన్డే వరల్డ్ కప్ రేసు నుంచి వెస్టిండీస్ ఔట్ !

ఇటీవల టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ మెగా టోర్నీ ముగిసిన వెంటనే వన్డే క్రికెట్ సందడి మొదలైంది. బంగ్లాదేశ్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లా పులులు అద్భుత ప్రదర్శన చేశాయి. నిర్ణయాత్మకమైన చివరి వన్డేలో 11 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 2-1తో సొంతం చేసుకున్నాయి. ఈ గెలుపు బంగ్లాదేశ్ ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, 2027 వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ రేసులో ఆ జట్టును ముందు వరుసలో నిలబెట్టింది.బంగ్లాదేశ్ సాధించిన ఈ విజయంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, బంగ్లాదేశ్ 10వ స్థానం నుంచి 9వ స్థానానికి ఎగబాకగా, వెస్టిండీస్ జట్టు 9 నుంచి 10వ స్థానానికి పడిపోయింది. 2027 వన్డే ప్రపంచకనప్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆతిథ్యం ఇస్తున్నాయి. ఆతిథ్య దేశాలుగా ఈ రెండు జట్లు నేరుగా అర్హత సాధించగా, మిగిలిన ఎనిమిది జట్లు ర్యాంకింగ్స్ ఆధారంగానే ప్రవేశిస్తాయి.వెస్టిండీస్ జట్టు 2027 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించాలంటే టాప్-10లో కొనసాగడం తప్పనిసరి. కానీ, ప్రస్తుతం బంగ్లాదేశ్ జోరు చూస్తుంటే కరేబియన్ జట్టుకు కష్టాలు తప్పేలా లేవు. రాబోయే వన్డే మ్యాచుల్లో వెస్టిండీస్ ఓడిపోతే, ఆ జట్టు క్వాలిఫికేషన్ రేసు నుంచి పూర్తిగా తప్పుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే గత వన్డే వరల్డ్ కప్‌నకు అర్హత సాధించలేకపోయిన వెస్టిండీస్, మరోసారి అటువంటి చేదు అనుభవాన్ని ఎదుర్కోవాల్సి రావడం ఆ జట్టు అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది.మరోవైపు, గత వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయిన భారత్, ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ టైటిల్ చేజార్చుకోకూడదని పట్టుదలగా ఉంది. సౌత్ ఆఫ్రికా గడ్డపై జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం టీమిండియా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికలతో సిద్ధమవుతోంది. మొత్తానికి 2027 వన్డే వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ పోరు రసవత్తరంగా మారింది.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు బ్రేక్ ఇవ్వనున్న మిచెల్ స్టార్క్




క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 రసవత్తర పోరుకు సమయం దగ్గరపడింది. మార్చి 28 నుంచి పండగ మొదలుకావాల్సి ఉండగా, టోర్నీ ప్రారంభానికి ముందే పలు జట్లకు ఊహించని షాకులు తగులుతున్నాయి. తమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారని భావించిన స్టార్ ప్లేయర్లు గాయాల బారిన పడి దూరం కావడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ వంటి జట్లు తమ ప్రధాన అస్త్రాలను కోల్పోయి ఇప్పుడు ప్రత్యామ్నాయాల వేటలో పడ్డాయి. సీజన్ ఆరంభానికి ముందే ఐపీఎల్ గ్లామర్‌ను తగ్గించేలా వరుసగా ఆటగాళ్లు తప్పుకుంటున్న ఈ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సీజన్ మొదలవ్వక ముందే భారీ ఎదురుదెబ్బ తగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ నుంచి ట్రేడ్ ద్వారా రాజస్థాన్‌లోకి వచ్చిన ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ సామ్ కరన్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యే అవకాశం ఉంది. మార్చి 5న భారత్ తో జరిగిన టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ తర్వాత ఆయన ఎటువంటి మ్యాచ్ ఆడలేదు. కరన్ లేకపోవడం వల్ల ఆల్ రౌండర్ల విభాగంలో రాజస్థాన్ బలహీనపడనుంది. ప్రస్తుతం ఆ జట్టులో రవీంద్ర జడేజా, డోనోవన్ ఫెరీరా వంటి ఆల్ రౌండర్లు ఉన్నప్పటికీ, కరన్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం రాయల్స్ తీవ్రంగా అన్వేషిస్తోంది. ఈసారి రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సరికొత్త సారథి రాబోతున్నాడు.


# టెన్నిస్ చాలా కష్టంగా అనిపిస్తోంది.. ఓడిపోయానంటే నమ్మలేకపోతున్నా..!

మహిళల టెన్నిస్‌లో మరో సంచలనం. ఒకప్పుడు వరల్డ్ నంబర్ 1 ఇగా స్వియాటెక్ మియామి ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. శుక్రవారం జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో ఈ టాప్ సీడ్ అనూహ్యంగా ఓటమి పాలైంది. రెండు గంటల 10 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో పోలె మగ్ద లినెట్టే చేతిలో స్వియాటెక్ చిత్తైంది.ఫేవరెట్‌గా ఇంటర్ మియామి ఓపెన్‌లో బరిలోకి దిగిన ఇగా స్వియాటెక్‌కు భారీ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఘోర పరాజయం చవిచూసిందీ మూడో ర్యాంకర్. 50వ ర్యాంకర్ పోలె మగ్ద లినెట్టే తొలి సెట్ నుంచి జోరు చూపించి 6-1, 5-7, 6-3తో స్వియాటెక్‌కు చెక్ పెట్టింది. దాంతో, డబ్ల్యూటీఏ టూర్‌లో తొలి రౌండ్‌లో 73 విజయాల రికార్డుకు బ్రేకు వేసింది.



# భారత్‌లో 2028 ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్

2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. పోలాండ్‌లోని టోరూన్ నగరంలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 2028 సంవత్సరానికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులను భారత్‌కు అప్పగించామని వరల్డ్ అథ్లెటిక్స్ వైస్ ప్రెసిడెంట్ అదిల్లే సుమరివాలా ప్రకటించారు. ఈ ఏడాదికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోలాండ్ నగరంలో మార్చి 20-22 వరకు జరగనుంది. ఈ ఈవెంట్ ప్రారంభం కావడానికి ఒక రోజు ముందు జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ 2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇచ్చే బాధ్యతకు భారత్‌కు అప్పగించింది. ఈ క్రమంలో ఈ మెగా ఈవెంట్ ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని కళింగ ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరగనుంది. కాగా, 2028 ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్ కోసం తమ బిడ్‌ను ఈ ఏడాది ప్రారంభంలోనే భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) వేసింది. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ నుంచి ఇద్దరు సభ్యుల బృందం ఈ ఏడాది జనవరిలో భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో ఉన్న అత్యాధునిక ఇండోర్ సదుపాయాన్ని పరిశీలించింది. ఈ క్రమంలో తాజా నిర్ణయం వెలువడింది.కాగా, 2028లో జరగబోయే ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కడంపై ఏఎఫ్ఐ అధ్యక్షుడు బహదూర్ సింగ్ సగూ సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుతోందనడానికి ఈ పరిణామం ఒక సూచిక అని పేర్కొన్నారు. "ప్రపంచ అథ్లెటిక్స్ 2028 ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌ను నిర్వహించే బాధ్యతను భారత్‌కు అప్పగించింది. ఇది భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుదలకు నిదర్శనం. ప్రముఖ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వరుసగా ఒలింపిక్, ప్రపంచ పతకాలు గెలిచినప్పటి నుంచి భారత ట్రాక్




అండ్ ఫీల్డ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది." అని బహదూర్ సింగ్ సగూ వెల్లడించారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి న్యూజిలాండ్ కూడా గతంలో ఆసక్తిని వ్యక్తం చేసింది. అయినప్పటికీ 2028లో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించే అవకాశం భారత్‌కు దక్కింది. భారత్ పోటీలో ఉన్నందున ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేసే నిర్ణయం తీసుకున్నప్పుడు తమను లోపలికి అనుమతించలేదన్నారు సాంకేతిక కమిటీ ఛైర్మన్, ఏఎఫ్ఐ మాజీ కార్యదర్శి రవీందర్ చౌదరి. ఆ తర్వాత ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని భారత్‌కు ఇచ్చినట్లు వరల్డ్ అథ్లెటిక్స్ కౌన్సిల్స్ ప్రకటించిందని తెలిపారు. ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్స్‌లో సాధారణంగా మూడు రోజుల పాటు 26 ఈవెంట్‌లు (పురుషులకు, మహిళలకు చెరో 13) జరుగుతాయి. పోలాండ్‌లో జరుగుతున్న ఈ ఎడిషన్‌లో 4ఇ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేను మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. ఆ 13 ఈవెంట్లలో 60 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500మీటర్లు, 3000 మీటర్లు, 60 మీటర్లు హర్డిల్స్, 4ఇ400 మీటర్లు రిలే, హై జంప్, పోల్ వాల్ట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, షాట్ పుట్, హెప్టాథ్లాన్ (మహిళలకు పెంటాథ్లాన్) ఉన్నాయి. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో 2024లో ప్రారంభమైంది. అక్కడి అత్యాధునిక ఇండోర్ ఫెసిలిటీలో 2028 ఏషియన్ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి భారత్ కూడా బిడ్ దాఖలు చేసింది. ఈ క్రమంలో ఏషియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు చెందిన ఇద్దరు సభ్యుల ప్రతినిధి బృందం ఈ ఏడాది కళింగ స్టేడియం కాంప్లెక్స్‌ను పరిశీలించింది.

# అట్టహాసంగా గద్దర్ ఫిల్మ్ అవార్డులు







## ఉగాది రోజు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రదానం

### తారల రాకతో పులకించిన చిత్రసీమ

ఉగాది సందర్భంగా గద్దర్ తెలంగాణ సినీ అవార్డులు వేడుక అంగరంగ వైభవంగా సాగింది. చిత్రసీమ మొత్తం తరలిరావడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ఏర్పాటు చేసి రెండేళ్లుగా ఘనంగా ప్రదానం చేస్తోంది. ఉగాది అనగానే గతంలో తెలుగు ప్రేక్షకులు.. చిత్రసీమ సినీ పురస్కారాల పండగని గుర్తు చేసుకొనేది. పలు కారణాలతో మధ్యలో పద్నాలుగేళ్లపాటు ఈ పురస్కారాలకు నోచుకోలేకపోయింది తెలుగు సినిమా. గతేడాది నుంచి సినిమా రంగంలోని ప్రతిభకు పట్టం కడుతూ... ఉత్తమ చిత్రాల రూపకల్పన కోసం ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ప్రదానం చేస్తోంది. గత ఆనవాయితీ మేరకే ఈసారి ఉగాది సందర్భంగానే గద్దర్ సినీ పురస్కారోత్సవం - 2025 వేడుకని నిర్వహించడం విశేషం. తెలుగు సంవత్సరాది రోజున... పురస్కారాల్ని చేతపట్టి సినీ తారలు, సాంకేతిక బృందాలు, దర్శక నిర్మాతలు మురిసిపోయారు. దక్షిణాది తారలతోపాటు... హిందీ తారలూ ఈ వేడుకలో పాల్గొని ప్రధాన ఆకర్షణగా నిలిచారు. సాంస్కృతిక కార్యక్రమాలు, జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుక ఆద్యంతం సందడిగా సాగింది. అలనాటి తారలు సావిత్రి, శ్రీదేవి, సౌందర్య తదితరుల్ని గుర్తు చేస్తూ... కథానాయిక నిధి అగర్వాల్ వేదికపై చేసిన నృత్యాలు, గాయని మంగ్లీ ఆటాపాట, 'నాగబంధం'లోని నమోరే పాటకు నభా నటేశ్, దక్ష నాగర్కర్ నృత్యాలు, దేవిశ్రీప్రసాద్ హుషారెత్తించేలా పాడిన పాటలు, ఆయన మార్క్ సంగీత ప్రదర్శనలు వేడుకకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగుసినీ తారలు, పురస్కార గ్రహీతలతోపాటు హిందీ నుంచి వచ్చిన మాధురీ దీక్షిత్, జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ సందడితో వేడుక కళకళలాడింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పర్యటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ఎఫ్.డి.సి ఎండీ సీహెచ్ ప్రియాంక తదితరులు విజేతలకు పురస్కారాల్ని ప్రదానం చేశారు. సాయిప్రసాద్ (తండ్రి రమేశ్ ప్రసాద్ బదులుగా, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు), సుద్దాల అశోక్ తేజ (సి.నారాయణరెడ్డి ఫిల్మ్ అవార్డు), అశ్వినీ దత్ (నాగిరెడ్డి చక్రపాణి అవార్డు), కమల్‌హాసన్ (సింగీతం శ్రీనివాసరావుకు బదులుగా, బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు) దక్కించుకున్నారు. సిఎంరేవంత్‌రెడ్డి, రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం స్వీకరిస్తున్న నాగచైతన్య, రష్మిక ఉత్తమ నటి పురస్కారం అందుకోవడానికి వేదికపైకి వచ్చిన రష్మిక మందన్నని 'మా ఊరి కోడలు...' అంటూ యాంకర్ సుమకి పరిచయం చేశారు రేవంత్‌రెడ్డి. పురస్కారం అందుకున్న అనంతరం రష్మిక మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేతులమీదుగా అందుకున్న ఈ పురస్కారం ఎంతో ప్రత్యేకం. రాష్ట్ర ప్రభుత్వం నా నటనని మెచ్చి పురస్కారం ఇచ్చిందని అన్నారు. ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్న నాగచైతన్య మాట్లాడుతూ 'పదహారేళ్ల సినీ ప్రయాణంలో ఇదెంతో ప్రత్యేకమైన గుర్తింపు. గద్దర్ గొప్ప వ్యక్తి, విప్లవకారుడు. ఆయన పేరు మీద ఏర్పాటు చేసిన ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సీనియర్ కథానాయిక మాధురీ దీక్షిత్ నుంచి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందుకున్న అనంతరం చిరంజీవి మాట్లాడుతూ 'కళాకారులకు ఎక్కడ గౌరవం దక్కుతుందో ఆ రాష్ట్రం, ఆ దేశం, ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నానుడి. దాని అర్థం పరమార్థం గ్రహించి నిర్లక్ష్యానికి గురైన పురస్కారాల్ని మళ్లీ పునరుద్ధరించి, పునరుజ్జీవం పోసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మేం కలిసిన ప్రతిసారీ సినిమా గురించి, సినిమా అభివృద్ధి గురించే చర్చ ఉంటుంది. తెలుగు సినిమా, దక్షిణ భారత సినిమా అని కాదు, భారతదేశ సినిమాకు హైదరాబాద్‌ని కేంద్రంగా నిలిపేందుకు, ఆ దిశగా తెలుగు చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సమాయత్తం అవుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ జరిగినప్పుడు సినిమాకి ప్రాధాన్యం కల్పించారు. చిత్ర పరిశ్రమకు చెందిన మంచి చెడులు చర్చించి సదుపాయాలు కల్పించేందుకు ముందుకొచ్చారు. సినిమావాళ్లకు అతి దగ్గరగా ఉన్నటువంటి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గద్దర్ సినీ పురస్కారాల్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆ దిశగా ప్రోత్సహిస్తే యువతరం మరిన్ని సినిమాలు చేస్తుంది' అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, కథానాయకుడు నాగార్జున చేతులమీదుగా అక్కినేని నాగేశ్వరరావు పురస్కారం అందుకున్న జయసుధ మాట్లాడుతూ 'ఏఎన్నార్‌తో ఎన్నో గొప్ప చిత్రాల్లో నటించాను. ఆయన హృదయానికి చికిత్స జరిగిన అనంతరం తిరిగి సినిమాల్లోకి వచ్చినప్పుడు 'ట్రెండ్ మారిపోయింది కదా, నటనలో ఏమైనా మార్పులు చేసుకోవాలా?' అంటూ అప్పుడప్పుడే పరిశ్రమలోకి వచ్చిన నటుడిలా అడిగేవారు. అంత గొప్ప నటుడు అంత సాధారణంగా ఉండటం మా అందరికీ ఓ గొప్ప పాఠం' అన్నారు. కాంతారావు పురస్కారాన్ని అందుకున్న ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ 'పదమూడేళ్లపాటు సినీ పరిశ్రమ పురస్కారాల కోసం ఎదురు చూసింది. అలాంటిది సూపర్‌స్టార్ కృష్ణ అభిమాని అయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతేడాది పురస్కారాల్ని పునః ప్రవేశపెట్టి తెలుగు సినిమా ఉనికిని, కళాకారుల్ని గుర్తించి, గౌరవించినందుకు నా అభినందనలు. గద్దర్ ప్రజా వాగ్గేయకారుడు. ఆయన పేరుపై ఈ పురస్కారాల్ని అందించినందుకు నా సెల్యూట్. ఎన్టీఆర్, ఏఎన్నార్ తర్వాత అంతటి మరో హీరో కాంతారావు. తెలంగాణ గడ్డ బిడ్డ అయిన ఆయన పేరుపై పురస్కారాన్ని నాకు ఇచ్చి జన్మ ధన్యం చేశారు' అన్నారు. బి.ఎన్.రెడ్డి పురస్కారానికి ఎంపికైన సీనియర్ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తరఫున కమల్‌హాసన్ పురస్కారాన్ని స్వీకరించడం విశేషం. పైడి జయరాజ్ పురస్కారాన్ని అందుకున్న కమల్‌హాసన్ మాట్లాడుతూ 'సింగీతం పురస్కారం అందుకున్నప్పుడు నాకు ఆయన 'సొమ్మొకడిది సోకొకడిది' సినిమా గుర్తుకొచ్చింది. గద్దర్‌కు ఉన్న మిలియన్లకొద్దీ అభిమానుల్లో నేను ఒకడిని. నా సినిమా కెరీర్‌లో నేను కలిసిన అత్యంత యువకుడైన సీనియర్ ఆయన. కవి, విప్లవకారుడైన ఆయన్ను గౌరవిస్తూ ఈ పురస్కారం ఏర్పాటు చేయడంతోనే మా అందరికీ గౌరవం దక్కినట్టైంది.' అన్నారు.






# ఉస్తాద్ భగ్ సింగ్ హిట్ టాక్

● దర్శకుడు హరీష్ శంకర్ ఆనందం



ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా బాగుందన్న అభిప్రాయం రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని దర్శకుడు హరీష్‌శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో... పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఉగాది సందర్భంగా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ అభిమానులు ఫోన్ చేసి 'అన్నా సినిమా చాలా బాగుంది' అంటున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చేలా సినిమాని మలిచాం. తొలి రోజు నుంచీ ఓ కమర్షియల్ సినిమా తీస్తున్నానని, ఒకప్పటిలా హుషారైన పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని చెబుతూ వచ్చా. సినిమా చూసినవాళ్లు ఈ సినిమాలో ఇన్ని అంశాలు ఉన్నాయని మాకు తెలియదంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులోని ప్రతి పాత్ర బాగా పండింది. అందరికృషితోనే ఇంత మంచి సినిమా చేయగలిగాం అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ థియేటర్ల దగ్గర పండగ వాతావరణం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అమెరికా అనే తేడా లేకుండా అన్ని చోట్లా ప్రేక్షకులు సినిమాని ఆస్వాదిస్తున్నారు. మేం ఊహించిన దానికంటే మంచి స్పందన వచ్చింది. పవన్ కల్యాణ్ వన్ మేన్ షో ఇది. హరీశ్‌శంకర్ ఎంతో బాధ్యతగా 'గబ్బర్‌సింగ్' సినిమాని మించేలా తెరకెక్కించారు. కచ్చితంగా భారీ వసూళ్లు సాధిస్తుందీ చిత్రం' అన్నారు. నిర్మాత రవిశంకర్.వై మాట్లాడుతూ 'పెద్ద హీరో నుంచి వాణిజ్య ప్రధానమైన సినిమా వచ్చి చాలా కాలమైంది. ఇందులో కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలూ ఉన్నాయి. మాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ఈ సినిమా విజయంపై మేం సంతోషంగా ఉన్నాం' అన్నారు. ఈ కార్యక్రమంలో కళా దర్శకుడు ఆనంద్‌సాయి, గీత రచయిత చంద్రబోస్ పాల్గొన్నారు.



# మణిరత్నం.. రహమాన్ కాంబో

● సాయిపల్లవి, విజయ్ సేతుపతి మూవీ

దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం రెహమాన్ ఇప్పటికే ఒక పాటను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జూలై నాటికి ప్రారంభం కానుంది.



# దురంధర్ -2కు మంచి రెస్పాన్స్




దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమీల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట్‌డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్ 2' రికార్డులు నెలకొల్పింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com